


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
28-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 259

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



# త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం

**ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి**

**జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు**

**కెటిఆర్ సవాల్‌పైనా మరోమారు ఘాటు విమర్శలు**

**మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్ ప్రభాత సూర్య :** రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు.

2లో

# వేటకొడవళ్ల నుంచి గొడ్డళ్ల వరకు వైసిపి ప్రస్థానం

**ఐటి నుంచి క్వాంటం వరకు మారడం మన విధానం**

**బోత్ ఆర్ నాట్ సేమ్. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్**

**మహానాడులో చంద్రాబు ఉద్వేగ ప్రసంగం**



**అమరావతి,ప్రభాత సూర్య :** మహానాడు వేదికగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఘాటు విమర్శలు చేశారు. 'వేట కొడవళ్ల నుంచి గొడ్డళ్లకు మారడం వైసీపీ విధానం... ఐటీ నుంచి క్వాంటం వరకు మారడం మన విధానం... బోత్ ఆర్ నాట్ సేమ్. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్' అంటూ వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత ఐదేళ్లు రాష్ట్రం ఎదుర్కొన్న పరిస్థితులే 'క్రూయల్ మెంటాలిటీ'కి ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. ఏపీ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. లెగసీ వేస్ట్ క్లీన్ చేశామని... డోర్ టూ డోర్ గార్బేజ్ కలెక్షన్ చేస్తున్నామని తెలిపారు.

2లో

## గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పుడు గమనిస్తుండాలి

**సొంత తల్లిని, చెల్లిని మెడపెట్టి గెంటేసిన చరిత్ర వారిది**

**డీఎస్సీని అడ్డుకోవాలని వైసీపీ నేతలు చూశారు**

**పదో తరగతి పేపర్ లీక్ చరిత్ర వారిదని మరచిపోవద్దు**

**మహానాడులో వైసిపి తీరును ఎండగట్టిన లోకేశ్**

**అమరావతి,ప్రభాత సూర్య :** గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పుడు గమనిస్తూ ఉండాలని.. జగన్ అండ్ కో



# కల్లాల వద్ద దైన్యంగా రైతులు

**పంటల కొనుగోలు లేక దీనావస్థ**

**వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి**

**బిఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలి**

**పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు**

**హైదరాబాద్ ప్రభాత సూర్య :** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు,

2లో

# మహారాష్ట్ర సీఎంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ

**తుమ్మిడిహట్టిపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామన్న రేవంత్ రెడ్డి**

**చర్చల కోసం సమయమివ్వాలని లేఖలో విజ్ఞప్తి**

**ఎఫ్ఆర్ఎల్ పెరిగినా మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువ ఉంటుందని వెల్లడి**



మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. తుమ్మిడిహట్టి బ్యారేజీ అంశంపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆ లేఖలో పేర్కొన్నారు. చర్చల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులకు సమయం ఇవ్వాలని, సమావేశానికి తేదీని ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టుకు 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్‌కు మహారాష్ట్ర ప్రభుత్వం గతంలో అంగీకరించిందని గుర్తు చేశారు. కానీ దీంతో ఉత్తర తెలంగాణ నీటి అవసరాలు తీరవని పేర్కొన్నారు. ఎఫ్ఆర్ఎల్ పెరిగితేనే గ్రావిటీ ద్వారా తెలంగాణకు నీళ్లు వస్తాయని తెలిపారు. ఎఫ్ఆర్ఎల్ పెంచినా మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువగానే ఉంటుందని పేర్కొన్నారు.

## జూన్ 12న బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించనున్న సీఎం

తెలంగాణలో ఇంటర్ విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ మెనూ

మెనూలో బోండా, దోశ, పూరీ, మిల్లెట్ ఇడ్లీ, ఉప్మా

ఫలహారాలలోకి చట్నీ, సాంబార్, మిక్స్ వెజిటేబుల్ కుర్మా



# భారత్, అమెరికా 'ఖనిజ' బంధం

**అరుదైన, కీలకమైన ఖనిజాల సరఫరాలో పరస్పర సహకారం**

**చరిత్రాత్మక ఒప్పందంపై సంతకాలు చేసిన ఇరుదేశాలు**

న్యూఢిల్లీ: అరుదైన, కీలకమైన ఖనిజాల సరఫరాలో పరస్పర సహకారమే లక్ష్యంగా భారత్, అమెరికాలు చరిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్నాయి.

# బండి భగీరథ్‌కు మేడ్చల్ లో వైద్య పరీక్షలు

**భగీరథ్ కు మూడు రోజుల పోలీస్ కస్టడీ**

**కీలక ఆధారాల సేకరణే లక్ష్యంగా పోలీసుల విచారణ**

**కట్టుదిట్టమైన భద్రత మధ్య వైద్య పరీక్షలు**

**మేడ్చల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలింపు**

మేడ్చల్: రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టిస్తున్న పోక్సో కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటూ, ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న నిందితుడు బండి భగీరథ్‌కు కోర్టు మూడు రోజుల పోలీస్ కస్టడీ విధించింది. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన



2లో

## గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేతల బాహాబాహీ..

కిందపడిన ఫిరోజ్‌ఖాన్

ప్రోటోకాల్ విషయంలో ఫిరోజ్ ఖాన్, ఉస్మాన్ అల్ హజ్రీ మధ్య ఘర్షణ

అజారుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో వివాదం

అడ్డుకునేందుకు ప్రయత్నించిన వీహెచ్‌ను నెట్టివేసే యత్నం

ఇది తమ ఫ్యామిలీ విషయమన్న ఫిరోజ్ ఖాన్

# డీకేఎస్‌కే పట్టం



2లో

**నేడు కర్ణాటక సీఎం పదవికి సిద్ధరామయ్య రాజీనామా**

**తొలుత మంత్రులు, ఎమ్మెల్యేలకు అల్పాహార విందు**

**అనంతరం నేరుగా లోక్‌భవన్‌కు వెళ్లి రాజీనామా సమర్పణ**

**అనంతరం సీఎల్పీ భేటీలో నూతన సీఎం ఎంపిక**

**30న శివకుమార్ ప్రమాణ స్వీకారం?**

బెంగళూరు: కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు జాతీయస్థాయిలో ఒక్కసారిగా చర్చనీయాంశంగా మారాయి. గత కొన్ని నెలలుగా ఉత్కంఠభరితంగా మారిన ముఖ్యమంత్రి మార్పు అంశం ఒక కొలిక్కి వచ్చింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి గురువారం రాజీనామా చేయనున్నారు.

# వేటకొడవళ్ల నుంచి గొడ్డళ్ల వరకు వైసిపి ప్రస్థానం

ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేశామని, ఆస్తుల భద్రత కోసం ప్రతి ఒక్కరికీ క్యూ ఆర్ కోడ్‌తో బ్లాక్‌చైన్ టెక్నాలజీ అమలు చేస్తున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ పరిణామాలు కూడా రాష్ట్రంపై ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. ఇరాన్‌లో యుద్ధం జరిగిందని... ఏపీలో గ్యాస్ సమస్య వచ్చిందని ప్రస్తావించారు. ఆక్వా, అరటికి రేట్లు పడిపోయాయని చెప్పారు. సంక్షేమాన్ని అవకాశంగా మార్చి ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తున్నామని వివరించారు. యువతకు కావాల్సింది గొడ్డలి వేటు కాదని... ఉద్యోగాలని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీ ముసుగులో 'గొడ్డలి పార్టీ' వచ్చిందని విమర్శించారు. 'ఐటీ నుంచి క్వాంటంకు మారడం మన నినాదం' అంటూ టెక్నాలజీ ఆధారిత అభివృద్ధిపైనే తమ దృష్టి అని తెలిపారు. పార్టీ కేడర్‌కు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నాయకులకు సూచించారు. కేడర్‌ను గౌరవంగా చూసుకోవాలని... ఏ నాయకుడైనా కేడర్‌ను ఇగ్నోర్ చేయడానికి వీల్లేదని హెచ్చరించారు. పోలింగ్ బూత్ స్థాయిలో ఉండే ప్రతి కార్యకర్త నాయకుడే... తయారు చేయాల్సింది అనుచరులను కాదు, నాయకులను అంటూ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి సంజీవని ఇచ్చాం... మైహెల్త్ యాప్ తీసుకొచ్చామని తెలిపారు. ప్రతి కార్యకర్త ఆరోగ్యాన్ని పార్టీ మానిటర్ చేస్తుందని అన్నారు. పార్టీ అధినేతగా కార్యకర్తల కుటుంబ సభ్యుల సర్వతోముఖాభివృద్ధికి కూడా తనదే బాధ్యత అని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. 'నాయకులను గౌరవిస్తాం... కానీ మీ పరిధిలో గెలవకపోతే మీకో దండం పెడతాం' అంటూ హెచ్చరించారు. మిత్రపక్షాలతో సమన్వయం కొనసాగించాలని సూచించారు. 'ఇగోలకు పోవద్దు... అహంకారం తగదు. మన కార్యకర్తకు ఇచ్చే గౌరవమే మనకు శ్రీరామరక్ష' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## మహారాష్ట్ర సీఎంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ

కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా భేటీ అయ్యారు. అమెండెడ్ భారత్ నెట్ ప్రోగ్రాం కింద తెలంగాణలో టీ-ఫైబర్ ప్రాజెక్టు అమలుపై చర్చించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి పలు కీలక అంశాలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి బలమైన హైస్పీడ్ ఇంటర్నెట్ అందించాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. అమెండెడ్ భారత్ నెట్ ప్రోగ్రాం అమలుకు సంబంధిత ఒప్పందాన్ని త్వరితగతిన కుదుర్చుకోవడం, పెండింగ్‌లో ఉన్న నిధుల విడుదల వేగవంతం తదితర అంశాలపై చర్చించారు. మండలం నుంచి గ్రామ పంచాయతీ రింగ్ నెట్ వర్క్ ఆస్తులను డిజిటల్ భారత్ నిధికి బదిలీ చేసేందుకు స్పష్టమైన విధానం ఏర్పాటు చేయడంపై వారు చర్చించారు. తెలంగాణ విజ్ఞప్తులపై సింధియా సానుకూలంగా స్పందించారు. కేంద్రం సహకరిస్తుందని హామీ ఇచ్చారు.

## జూన్ 12న బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించనున్న సీఎం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో ఇంటర్ విద్యార్థులకు సంబంధించిన బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ ఈ ఏడాది నుంచి అమలు చేయనున్నారు. ఈ బ్రేక్ ఫాస్ట్ విధానానికి సంబంధించిన మెనూ విడుదలైంది. మెనూలో బోండా, దోశ, పూరీ, మిల్లెట్ ఇడ్లీ, ఉప్మా ఉన్నాయి. రోజుకో వంటకాన్ని విద్యార్థులకు ఇవ్వనున్నారు. జూన్ 12న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. విద్యార్థులకు సరైన పోషకాలు అందించేలా మెనూను రూపొందించారు. ఈ ఫలహారాలలోకి చట్నీ, సాంబార్, మిక్స్ వెజిటెబుల్ కుర్మా వంటివి అందించనున్నారు. ఇంటర్ విద్యార్థులకు బలవర్ధక ఆహారాన్ని అందించేందుకు ఈ బ్రేక్ ఫాస్ట్ విధానాన్ని ఈ సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నారు. ఈ పథకం కోసం ప్రతి సంవత్సరం రూ.120 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. బ్రేక్ ఫాస్ట్ పథకం కింద రాష్ట్రంలోని 1.92 లక్షలమంది ఇంటర్ విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా పాఠశాల విద్యార్థులకు మాత్రమే మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయా రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు. కానీ తెలంగాణలో ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నారు. మధ్యాహ్న భోజనంతో పాటు బ్రేక్ ఫాస్ట్ కూడా ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడంతో, దీనిని ఈ సంవత్సరం నుంచి అమలు చేయనున్నారు.

## గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేతల బాహాబాహీ..

కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం రసాభాసగా మారింది. మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ ముందే నేతలు ఫిరోజ్ ఖాన్, ఉస్మాన్ అల్ హజ్రీ ఘర్షణపడ్డారు. ఉస్మాన్ నెట్టివేయడంతో ఫిరోజ్ ఖాన్ కిందపడ్డారు. ప్రోటోకాల్ విషయంలో వీరి మధ్య గొడవ జరిగింది. అజారుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో వివాదం చెలరేగింది. ఈ క్రమంలో ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. ఇద్దరి మధ్య ఘర్షణను అడ్డుకునేందుకు సీనియర్ నేత వి. హనుమంతరావు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఆయనను కూడా నెట్టివేసేలా వారి తీరు ఉండటంతో మిగిలిన వారు అడ్డుకున్నారు. ఈ పరిణామంతో అజారుద్దీన్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమావేశం ముగిసినట్లు పొన్నం ప్రభాకర్ ప్రకటించారు.

**గొడవపై స్పందించిన ఫిరోజ్ ఖాన్**

కుర్చీ విషయంలో చిన్న మిస్ అండర్‌స్టాండింగ్ వల్ల గొడవ జరిగిందని ఫిరోజ్ ఖాన్ తెలిపారు. మంత్రి పక్కన కూర్చోవాలని అందరూ అనుకున్నారని పేర్కొన్నారు. ఉస్మాన్ తనకు పెద్దన్నలాంటివాడని పేర్కొన్నారు. ఇది తమ కుటుంబ విషయమని స్పష్టం చేశారు.

# త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం

తొలిదశలో హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి అవసరమైన కార్యాచరణ కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లాం. 13 చోట్ల స్థలాలు పరిశీలించాం. జీహెచ్ఎంసీలో స్థలం కొరతతో 18వేల ఇళ్లే ఇచ్చాం. పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములను కేటాయిస్తున్నాం. జీవనోపాధికి అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో, నివాసయోగ్యమైన ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తాం అని వివరించారు. పేదల ఆలోచనలు, సూచనలకు అనుగుణంగానే యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మిస్తాం. ఒక్క రూపాయి ఫీజు కూడా తీసుకోకుండా మహిళల పేరుమీద రిజిస్ట్రేషన్ న్ చేస్తాం. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పంపిణీ జరుగుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 10 ఇళ్లు కూడా నిర్మించలేదు. మా ప్రభుత్వం వచ్చాక ఒక్కో నియోజకవర్గానికి 3,500కు పైగా ఇళ్లు ఇచ్చాం. రెండో విడతలో 2వేల ఇళ్లు కేటాయిస్తాం అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు, తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం హైదరాబాద్‌లో సవాల్ విసిరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే ఎక్కువ కడితేనే తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. లేదంటే ఎమ్మెల్యేగా కూడా పోటీ చేయనని పేర్కొన్నారు. మీకంటే ఎక్కువ ఇళ్లు నిర్మిస్తే.. మీరు పోటీకి దూరంగా ఉంటారా? అంటూ కేటీఆర్‌ను పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. వీరిద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ మహానగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు నిరూపించినా.. తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ సవాల్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. మే 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో హైదరాబాద్‌లోని మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర ఏళ్లలోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. ఇందిరమ్మ పాలన అంటే ఏమిటో గ్రామాల్లోకి వెళ్లి ఆ ఇళ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుందని కేటీఆర్‌కు ఆయన స్పష్టం చేశారు. ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందంటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి చురకలంటించారు. అలాగే జూన్ 1వ తేదీన మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి నిన్న మొన్నటి వరకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిందని కేటీఆర్‌కు పొంగులేటి గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్‌కు పొంగులేటి స్పష్టం చేశారు. దాంతో మీరు ప్రత్యేకంగా రాజకీయ సన్యాసం తీసుకోనక్కర్లేదరటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి వ్యంగ్యంగా అన్నారు.

# గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పుడు గమనిస్తుండాలి




డీఎస్సీపై చేసే కుట్రలను తిప్పి కొట్టాలని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత తల్లిని, చెల్లిని మెడపెట్టి గెంటేశారని ధ్వజమెత్తారు. జగన్ బాబాయి, మాజీ మంత్రి వివేకానందరెడ్డిని గొడ్డలితోనే కదా చంపారు... అందుకే వైసీపీని గొడ్డలి పార్టీ అని పిలుస్తున్నామని విమర్శించారు. గత మహానాడులో 6 శాసనాలు ప్రవేశపెట్టామని.... వీటిని మనం ఎప్పుడు గుర్తుపెట్టు కోవాలని సూచించారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు వేడుకల్లో లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. డీఎస్సీని అడ్డుకోవాలని వైసీపీ నేతలు చూశారని ధ్వజమెత్తారు. 'నీది పదోతగరతి పేపర్ లీక్ చేసిన చరిత్ర.. నాది స్టాన్‌ఫర్డ్‌లో చదివిన చరిత్ర. బోత్ ఆర్ నాట్ సేమ్ బ్రదర్ సైకో. టీచర్లను మేము సింగపూర్ పంపిస్తే.. నువ్వు మద్యం షాపుల ముందు కాపలా పెట్టావ్' అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజం గడపదాటే లోపల అబద్ధం ప్రపంచాన్ని చుట్టేస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. టీడీపీలో సంస్కరణలు తీసుకురావడానికి ఎంతగానో పోరాడామని తెలిపారు. జిల్లాస్థాయి నుంచి పార్లమెంటరీ స్థాయికి పార్టీ ఎదుగుదలకు చాలా పోరాటం చేశామని చెప్పుకొచ్చారు. ఒక మండల పార్టీ అధ్యక్షురాలు శ్రీదేవిని, ధనుంజయ్‌లను పొలిట్‌బ్యూరోలోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో శాంతిభద్రతలకు ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల ఆందోళనలకు అనుమతి ఇస్తున్నామని తెలిపారు. ఎక్కడా కూడా గేట్లను తాళ్లతో కట్టలేదని తేల్చిచెప్పారు. చిన్నచిన్న సమస్యలు ఉండొచ్చని.. వాటిని నాలుగు గోడల మధ్య కూర్చుని పరిష్కరించుకోవాలని సూచించారు. 151 సీట్ల నుంచి 11 స్థానాలకు వైసీపీ ఎలా వచ్చిందో చూశామని.. ప్రజల దగ్గరకు టీడీపీ నేతలు వెళ్లాలని.. వారి సమస్యలు పరిష్కరించాలని మంత్రి నారా లోకేశ్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం కొనసాగింపు చాలా అవసరమని... అందరూ ఈ విషయాన్ని ఆలోచించాలని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 1983లో టీడీపీని ఎన్టీఆర్ అధికారంలోకి తీసుకువచ్చారని చెప్పారు. 1982లో ఏపీ, బిహార్ తలసరి ఆదాయం ఒకేలాగా ఉండేదని.... టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మార్పు తెచ్చిందని ప్రస్తావించారు. తెలుగుదేశం వరుసగా అధికారంలోకి వచ్చి ఉంటే రాష్ట్రం చాలా అభివృద్ధి చెంది ఉండేదని చెప్పుకొచ్చారు. ఏపీలో నమో అంటే నాయడు... మోదీ జోడీ అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు రాజమండ్రి జైల్లో ఉన్నప్పుడు తనకు అండగా పవన్ కల్యాణ్ నిలిచారని ప్రస్తావించారు. చంద్రబాబు జైలుకు వెళ్తున్నప్పుడు తొలిసారిగా పవన్ ఫోన్ చేశారని గుర్తుచేశారు. డబుల్ ఇంజిన్ బు÷-లలెట్ ట్రైన్ ఉండటంతోనే విశాఖ ఉక్కు, రైల్వేజోన్ సాధించామని తెలిపారు. కర్నూలుకు హైకోర్టు బెంచి తెస్తామని, రాయలసీమకు ౹÷టైర్ జెట్ పరిశ్రమ తీసుకువచ్చామని

## కల్లాల వద్ద దైన్యంగా రైతులు

కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతాంగానికి అండగా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆపత్కాలంలో రైతన్నలకు భరోసా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పలు మార్కెట్ యార్డుల్లో వడ్లు వర్షానికి కొట్టుకుపోతుంటే రైతన్నలు కన్నీరుమున్నీరు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు లేక సెల్‌ఫోన్ల వెలుతురులో రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి పడుతున్న అవస్థలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు లేకపోవడం వల్లే నేడు రైతన్నలు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్లే రైతుల ఆరుగాలం కష్టం కళ్లముందే నీళ్లపాలవుతోందని ధ్వజమెత్తారు. ఈ కష్టకాలంలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో రైతాంగానికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ శ్రేణులన్నీ క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని కేటీఆర్ సూచించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తక్షణమే తమ తమ పరిధిలో అకాల వర్షాల వల్ల ప్రభావితమైన అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు. రైతుల పక్షాన నిలబడి ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా, రైతులకు న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచాలని దిశానిర్దేశం చేశారు. మార్కెట్ యార్డుల్లో తడిసిన వరి, మొక్కజొన్న తదితర ధాన్యాన్ని తేమ శాతం, తరుగు లాంటి ఎలాంటి సాకులు చెప్పకుండా బేషరతుగా కనీస మద్దతు ధరకు (ఓ÷ాఖ) ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరికీ వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకో వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మొద్దునిద్ర వీడి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## రైతుల ఆగ్రహంలో కాంగ్రెస్ కొట్టుకుపోతుంది

వనపర్తి: రైతులకు దుర్భర పరిస్థితులు కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం మట్టికొట్టుకుపోవడం ఖాయమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. బుధవారం బీఆర్ఎస్ శ్రేణులతో కలసి జిల్లాలోని పెద్దమందడి మండలంలో పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతలపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరిత చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలమవడం రేవంత్ రెడ్డి చేతగానితనం, నిర్లక్ష్యమేనని ఆరోపించారు. రైతులకు ఉద్దేశపూర్వకంగానే సకాలంలో యూరియా ఇవ్వకుండా, కరెంట్ సరఫరాలో కోతలు పెడుతూ, కొనుగోలులో తీవ్ర జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు విసిగిపోయి తమ ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటే, ప్రభుత్వంపై భారం పడకుండా ఉంటుందని రేవంత్ కుట్ర చేస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. నాడు కేసీఆర్ పంట చేతికి రాగానే వెంటనే ధాన్యం కొనుగోలు చేసి, వారం రోజుల్లోనే నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని గుర్తు చేశారు.

## బండి భగీరథ్‌కు మేడ్చల్ లో వైద్య పరీక్షలు

ఈ కేసుకు సంబంధించి దర్యాప్తును కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం పర్యవేక్షిస్తోంది. ఈ కేసులో మరిన్ని కీలక వివరాలు, సాక్ష్యాలను రాబట్టేందుకు నిందితుడిని తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పోలీసుల విజ్ఞప్తిని పరిశీలించిన మేడ్చల్-మల్కాజిగిరి పోక్సో కోర్టు మంగళవారం నిందితుడిని మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

**కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్య పరీక్షలు :** న్యాయస్థానం అనుమతితో పోలీసులు బండి భగీరథ్‌ను బుధవారం తమ కస్టడీలోకి తీసుకున్నారు. ఇందులో భాగంగా బుధవారం మధ్యాహ్నం సమయంలో నిందితుడిని కట్టుదిట్టమైన భద్రత మధ్య మేడ్చల్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ మూడు రోజుల కస్టడీలో కేసు నిరూపణకు అవసరమైన మరిన్ని కీలకమైన ఆధారాలను సేకరించాలని పోలీసులు ప్రయత్నం ముమ్మరం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# డీకేఎస్‌కే పట్టం

ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించనున్నారు. కాంగ్రెస్ అధిష్టానంతో మంగళవారం సుదీర్ఘంగా జరిగిన చర్చల అనంతరం సిద్ధరామయ్య పదవి నుంచి తప్పుకోవడానికి అంగీకరించిన సంగతి తెలిసిందే. ఢిల్లీలో వరుస సమావేశాల అనంతరం మంగళవారం రాత్రి బెంగళూరుకు తిరిగివచ్చారు. బుధవారం మీడియా సమావేశం నిర్వహించి తన రాజీనామాను ప్రకటిస్తారని వార్తలొచ్చాయి. కానీ, మీడియా సమావేశాన్ని గురువారానికి వాయిదా వేసుకున్నారు. చివరిసారిగా ముఖ్యమంత్రి హోదాలో తన సహచర మంత్రులు, ఎమ్మెల్యేలకు గురువారం ఉదయం 8.45 గంటలకు అల్పాహార విందు ఇవ్వబోతున్నారు. అనంతరం 10.30 గంటలకు లోక్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్‌కు తన రాజీనామా లేఖను అందిస్తారు. సీఎం రాజీనామా తర్వాత కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. ఈ భేటీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్, కర్ణాటక కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి రణదీప్ సుర్జేవాలా కూడా పాల్గొంటారు. పార్టీ హైకమాండ్ తీర్మానాన్ని ఎమ్మెల్యేలకు వివరించనున్నారు. నూతన శాసనసభాపక్ష నేతను ఎన్నుకుంటారు. అధిష్టానం సూచనల మేరకు ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్‌ను సీఎల్పీ నాయకుడిగా ఎన్నుకోనున్నట్లు సమాచారం. సీఎల్పీ ఆమోదం అనంతరం ఆ నిర్ణయాన్ని గవర్నర్‌కు తెలియజేస్తారు. నూతన ముఖ్యమంత్రిగా డి.కె.శివకుమార్ ప్రమాణ స్వీకారం చేయడం లాంఛనమేనని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేస్తారన్న వార్తలను ఆయన వర్గం నేతలు, అనుచరులు జీర్ణించుకోలేకపోతున్నారు. దీనిపై స్పష్టత కోరుతూ ఆయన ఇంటికి పరుగులు పెట్టారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు సిద్ధరామయ్యను కలుసుకొని తదుపరి కార్యాచరణపై చర్చించారు. ప్రస్తుత పరిణామాలపై వారంతా ఆందోళన వ్యక్తం చేయగా, సిద్ధరామయ్య మాత్రం మౌనం వహించినట్లు సమాచారం. రాజీనామా చేయవద్దని బుజ్జగించే ప్రయత్నం చేసినప్పటికీ సిద్ధరామయ్య స్పందించకుండా మిన్నకుండిపోయారు.

# పేదరికం విజయానికి అడ్డు కాదు

## పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థినీ తన్మయి కి అభినందనలు:షేక్ బాజీ బాబా

### ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు

### -తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** ఖమ్మం పట్టణంలోని 32 వ డివిజన్ కు చెందిన నైనారపు ప్రసాద్ -లక్ష్మీ ప్రసన్న దంపతుల కుమార్తె తన్మయి పదవ తరగతి పరీక్షలలో 548 మార్కులు సాధించిన సందర్భంగాఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.కోరిపల్లి శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికం సైతం లెక్కచేయకుండా పట్టుదలతో అత్యధిక మార్కులు సాధించడం గర్వకారణం అని ఇదే పట్టుదలతో రాబోయే రోజుల్లో కూడాఇదే స్ఫూర్తి పట్టుదలతో ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తన్మయి కి స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.చదువుకు పేదరికం అడ్డు కాదని పట్టుదలతో విజయాలను సాధించవచ్చని ఉన్నతరంగాలకు వెళ్లగలమని ఎక్కడ అధైర్య పడకుండా పట్టుదలతో చదువులు కొనసాగించి రాబోయే రోజుల్లో విజయాలను సొంతం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కుక్కల రామకృష్ణ పగిడిముక్కల విజయ్ కాంపాటి ఉపేందర్ దుబాయ్ శ్రీను పిల్లిగుండ్ల ముత్తయ్య తోళ్ల రాకేష్ తంబర్ల వెంకట కర్ణ తోల శివ రవి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన ప్రగతి ప్రణాలిక మహిళా వారోత్సవాలు

### ఆగా మోత్కూర్ అంగన్వాడి సెంటర్లో

**ప్రభాత సూర్య మానవులపల్లి (మే 27)ప్రతినిధి :** దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో గల మాడుగులపల్లి మండలం ఆగమోత్కూరు గ్రామ పంచాయతీలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలు 25 మే నుండి జూన్ 1 వరకి జరిగే కార్యక్రమాల్లో భాగంగా మహిళా వారోత్సవాలు అంగన్వాడీ పరిధిలో సిడిపిఓ ఆదేశాల మేరకు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీపీస్ రమణి మాట్లాడుతూ బాలవివాహము బతుకు ఆగము అనే నినాదం సోషల్ మీడియా పోస్టర్ మరియు అవగాహన కార్యక్రమాలు చేయడం బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించటం జరిగింది గ్రామపంచాయతీ నుండి బాల్య వివాహాలు చేయరాదు అనే తీర్మానం ఇవ్వాలని కూడా చెప్పటం జరిగింది గౌరవ సర్పంచ్ అండెం రేణుక మాట్లాడుతూ బాల్య వివాహరహిత గ్రామంగా చేయడానికి తమ వంతు కృషి చేస్తాం అన్నారు .ఈ ప్రోగ్రాం కి అంగన్వాడీ సూపర్వైజర్ జ.నాగమణి, ఐసీపీస్ కౌన్సిలర్ రమణి , హెచ్ఎం వినోదుకుమార్ , హెల్త్ సూపర్వైజర్ నర్సయ్య వనజాత ,అంగన్వాడి టీచర్ హేమలత ,శకీరాబాను, ఆశ వర్కర్స్, కిషోర్ బాలికలు గ్రామ పెద్దలు గర్భిణీ బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

## విత్తనాల దుకాణాలను పరిశీలించిన అగ్రికల్చరల్ అసిస్టెంట్ డైరెక్టర్



**మిర్యాలగూడ మే 27:- (ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ పట్టణంలోని విత్తనాల దుకాణాలను బుధవారం మిర్యాలగూడ వ్యవసాయ శాఖ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. ఋష్యేంద్రమణి తనిఖీ చేశారు. పట్టణంలోని తెలంగాణ సీడ్స్ తదితర షాపుల్లో పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ వానాకాలం సాగు ప్రమోషన్ 8 వరి రకాలను మాత్రమే సాగు చేయాలని కోరారు. వాటిలో 140 రోజుల నుండి 150 రోజులకు కోతకు వచ్చే బిపిటీ 6204 సాంబమసూరి రకం, 120 నుండి 125 రోజులకు వచ్చే తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్-15048), 120 నుండి 125రోజులలో వచ్చే కెఎన్ఎం 1638, 130 నుండి 135 రోజులకు వచ్చే జైశ్రీరాం, 135 నుండి 140 రోజులకోచ్చే హెచ్ఎంటీ, సోనా, 125నుండి 136 రోజులకు వచ్చే డబ్ల్యూజిఎల్ 962, 140 నుండి 145 డబ్ల్యూజిఎల్ 44(సిద్ది), 120 నుండి 125 రోజులకు వచ్చే జెజిఎల్ 1798 సాగు చేసుకోవాలి. సన్న దాన్యం పండించి లాభం పొందాలన్నారు.



అయ్యప్ప స్వామి దేవాలయా నిర్మాణానికి51001 రూపాయల విరాళం...... ప్రభాత సూర్య చండూర్..... చండూరు మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మితమైతున్న అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణం కోసం తమ వంతు సహాయంగా చండూర్ మున్సిపాలిటీ పరిధికి, వారి కుమారుడు రూప కరుణాకర్ దంపతులు దేవాలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు కు51001 రూపాయలను అందజేశారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు డీలర్ వెంకన్న, రాపోలు సత్యనారాయణ,ఐత రాజు మల్లేష్, గొట్టిపర్తి చంద్రశేఖర్, ఏలే చంద్రశేఖర్, బోడ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక కొత్తగూడెం జిల్లా కన్వీనర్ గా మూల నాగిరెడ్డి



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భట్టు రాజేందర్ నాయక్ కొత్తగూడెం జిల్లా కన్వీనర్ గా మూల నాగిరెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా రాజేందర్ ఖమ్మంలో మాట్లాడుతూ నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఇంటి స్థలము పెన్షన్ వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## లక్ష రూపాయల విలువైన ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు, మే 27,ప్రభాత సూర్య :** ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీకి చెందిన నోముల నరసింహ గౌడ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ఓసి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన లక్ష రూపాయల విలువైన ఎల్ఓసిని బుధవారం సాయంత్రం పటాన్చెరు లోని తన కార్యాలయంలో నరసింహ గౌడ్ కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ సుందరీకరణ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి






**మిర్యాలగూడ మే 27:- (ప్రభాత సూర్య):** మిర్యాలగూడ పట్టణం హనుమాన్ పేటలోని ఫ్లైఓవర్ కింద సుందరీకరణ నిర్మాణ పనులనుశాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ బుధవారం పర్యవేక్షించారు. పార్క్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులు, కాంట్రాక్టర్ లను సూచించారు. అతిత్వరలో ఫ్లైఓవర్ అండర్ గ్రౌండ్ సుందరంగా తీర్చిదిద్ది.. పట్టణ ప్రజలకు అందించాలని అదేశించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు గిరిధర్, జావెద్, మునిసిపల్ డిఇఇ వెంకన్న నాయకులు పాతురి శరత్, కాంట్రాక్టర్ ఋషి, అధికారులు పాల్గొన్నారు..

## కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధరలపై నేడు నిరసన

### సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు

**మిర్యాలగూడ మే 27:-( ప్రభాత సూర్య) :** కేంద్ర ప్రభుత్వం వానాకాలం 26 -27 సంవత్సరానికి రైతులు పండించిన పంటల కు కనీస ధరను అశాస్త్రీయంగా ప్రకటించింన దానికి నిరసనగా వామపక్ష రైతు సంఘాలు గురువారం నాడు మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ సంఘాల ప్రతినిధులు తెలిపారు. బుధవారం నాడు స్థానిక రైతు సంఘం కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వసుకుల మట్టయ్యలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి రైతుల పట్ల శ్రద్ధ లేదని మాటలకే పరిమితం అవుతున్నారని విమర్శించారు. ఆరుగాలాలు రైతు కష్టించి పండించిన వివిధ రకాల ధాన్యాలకు గిట్టుబాటు ధర ప్రకటించకపోవడం విచారకరమన్నారు. వివిధ రాష్ట్రాల ఎన్నికలకు ముందు డీజిల్ పెట్రోల్ ధరలపై నోరు మెదపని కేంద్ర ప్రభుత్వం అనంతరం ధరలను పెంచడం రైతులను ఇబ్బందులు పెట్టడమేనని వారన్నారు. దేశానికి వెన్నుముకైనా రైతును ఇబ్బంది పెడితే అట్టి ప్రభుత్వాలకు ప్రజలు సరైన సమయంలో సరైన సమాధానం ఇస్తారని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ గురువారం జరిగే నిరసన కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు మల్లు గౌతంరెడ్డి రైతు సంఘం జిల్లా నాయకులు పోలేపల్లి గోవిందరెడ్డి చౌగానే వెంకన్న పాల్గొన్నారు.



## ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి

**తుర్కపల్లి ,మే 27 ప్రభాతసూర్య :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వేగవంతంగా రవాణా చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.బుధవారం తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి, తుర్కపల్లి గ్రామాల్లో గల ఐకెపి పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం వల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని ,ఇంకా ఎంత ధాన్యం నిలువలో ఉందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎటువంటి ఆలస్యం లేకుండా కొనుగోలు చేసి తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోజుకు తూకం వేసిన ధాన్యానికి అనుగుణంగా సరిపడ లారీలను అందుబాటులో ఉన్నాయా లేదా అని అధికారులను ప్రశ్నించారు.



ప్రతిరోజు కనీసం నాలుగు లేదా ఐదు లారీల వరకు ధాన్యాన్ని కాంట వేసి మిల్లులకు పంపించాలని అధికారులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం నిలువలు పేరుకు పోకుండా నిరంతరం రవాణా ప్రక్రియ కొనసాగించాలని సూచించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా తడిసిన ధాన్యం ఉన్నా కూడా రైతులకు ఇబ్బందులకు గురి చేయకుండా ప్రభుత్వ నిబంధన ప్రకారం కొనుగోలు చేయాలని అన్నారు. రైతులు దాన్యం విక్రయంలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యంపై కవర్లను కప్పి ఉంచాలని, త్వర త్వరగా లారీలను తెప్పించి రవాణా వేగవంతంగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులకు నిర్వాహకులకు తగు సూచనలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి తహసిల్దార్ రవికుమార్ ,ఆర్ ఐ జహంగీర్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ,రైతులు పాల్గొన్నారు



## అంగన్వాడి కేంద్రంలో మహిళా వారోత్సవాలు ఏర్పాటు

**తుర్కపల్లి ,మే 27 ప్రభాతసూర్య :** తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో మహిళా వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ తునికి సులోచన మాట్లాడుతూ గర్భిణీలకు రక్త పరీక్షలు, ఎనీమియా గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. మహిళా వారోత్సవాలను ఈనెల 25 నుండి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వంటల కాంపిటీషన్ నిర్వహించి తల్లులకు పౌష్టికాహారాల విలువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శ్యామల, భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం సంధ్యారాణి ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా విస్తృత సవరణకు రాజకీయ పార్టీలు సహకరించాలి



**మిర్యాలగూడ మే 27:- (ప్రభాత సూర్య ) :** ఓటర్ జాబితా విస్తృత సవరణ (ఎస్ఐఆర్) వచ్చే జూన్ 15 నుండి అక్టోబర్ 10వరకు జరగనున్నదని రాజకీయ పార్టీలు సహకరించాలని మిర్యాలగూడ ఆర్డిఓ, ఓటర్ నమోదు అధికారి ఎస్. రమణారెడ్డి కోరారు. బుధవారం సాయంత్రం స్థానిక రెవిన్యూ డివిజన్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితాలో తప్పులు దొర్లిన సరి చేసుకోవడానికి, నూతన ఓటర్ గా నమోదుకు జూన్ 25 నుండి జులై 26 వరకు ఫారం 8 తీసుకుంటారని, జులై 30న ముసాయిదా జాబితా ప్రదర్శిస్తారని, ఆగష్టు 31న అభ్యంతరాలు స్వీకరించి సెప్టెంబర్ 28న తుది జాబితా ప్రచురిస్తారని తెలిపారు. అదేవిదంగా బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి పేర్లు సమర్పించాలని పార్టీ నేతలను కోరారు. ఎస్ఐఆర్ కోసం జరుగుతున్న మ్యాపింగ్ కాని వారు 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి సమర్పించి ఓటర్ గా నమోదు కావాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్ పి. శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ రింగు ప్రవీణ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సజ్జల నాగిరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, తెలంగాణ జనసమితి నియోజకవర్గం కన్వీనర్ క్రాంతికుమార్, ఎఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సాయ్యేద్ ఫారుక్ బిఎస్పీ నాయకులు ఎస్కె గాలిబ్ లు పాల్గొన్నారు.

## ఘనంగా జిట్టా సునీల్ యాదవ్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్, పలువురు నాయకులు**



**కూకట్ పల్లి, మే 27 (ప్రభాత సూర్య) :** కైతలాపూర్ డివిజన్ పరిధిలో ని ప్రగతి నగర్ కమ్యూనిటీ హాల్ లో కూకట్ పల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు జిట్టా సునీల్ యాదవ్ జన్మదిన సందర్భంగా కైతలాపూర్ డివిజన్ లో పలు కాలనీ వాసులు, రాజకీయ ప్రముఖులు, స్నేహితులు మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, మాజీ కార్పొరేటర్లు పగడాల బాబురావు, కోడిచెర్ల మహేందర్, తూము శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, ఎ బ్లాక్ అధ్యక్షులు పి నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, గుడెప్ నాగారజ్, గాలిబాలాజీ, శేరి సతీష్ రెడ్డి, పుష్ప రెడ్డి, యాదగిరి, తూము మనోజ్ కుమార్, దినేష్, ప్రతాప్ రెడ్డి, రాచమల్ల శేఖర్ గౌడ్, రమేష్, కృష్ణ రాజ్ పుత్, ప్రవీణ్, అసిఫ్, సచిన్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## పోష్ (పిఓఎస్హెచ్)చట్టంపై ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో
# అవగాహనా కార్యక్రమం





**మిర్యాలగూడ మే 27:-( ప్రభాత సూర్య) :** ప్రజాపాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ పిఓ రేఖల మమత ఆదేశాల మేరకు బుధవారం ఇస్లాంపురం సెక్టర్ పరిధి సుందర్ నగర్, గాంధీనగర్ సెక్టార్ షాబునగర్, రాంనగర్, అన్నారం సెక్టార్ రాజీవ్ నగర్ అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నివారణ చట్టపరమైన బాధ్యతలకు సంబంధించిన యజమానులు, ఉద్యోగులు హెచ్ఆర్ నిపుణులలో పిఓఎస్హెచ్ చట్టం- 2013 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మునిసిపల్ కౌన్సిలర్ బూడిద సైదులు మాట్లాడుతూ మహిళలు ఉద్యోగాలు చేసే ప్రదేశాల్లో కానీ కూలి పనికి వెళ్లే ప్రదేశాల్లో కానీ ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినట్లయితే భయపడకుండా షీ టీం వారికి 181 నెంబర్ కు కాల్ చేసి ధైర్యంగా చెప్పాలన్నారు. ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో

**ఐసిడిఎస్ సూపర్వైజర్లు**

కె.నాగమణి, ఎండి.నజీమాబేగం, నిహారికలు మాట్లాడుతూ మహిళలు పనిచేసే ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, షాపింగ్ మాల్స్ లో కూలి చేసే యజమానులలో ఎవరైనా మహిళలను లైంగిక వేధింపులకు గురిచేస్తే పిఓఎస్హెచ్ చట్టం2013 ప్రకారం శిక్షకు అర్హులు అవుతారని ప్రతి చట్టం గురించి అందరూ తెలుసుకొని నిర్భయంగా చట్టానికి తెలియచేయాలన్నారు. అనంతరం ప్రతి కార్యాలయంలో మహిళల గౌరవం భద్రత సమానత్వాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అన్ని రకాల లైంగిక వేధింపులను నివారించడానికి నిషేధించడానికి వాటిపై ప్రతిస్పందించడానికి మేము కట్టుబడి ఉన్నామని సురక్షిత గౌరవప్రద, సమ్మిళితమైన కార్యాలయ వాతావరణాన్ని కల్పిస్తామని, బాధితులు నిర్భయంగా మాట్లాడేలా ప్రోత్సహిస్తామని పిఓఎస్హెచ్ చట్టం 2013 ప్రకారం సరైన పరిష్కార యంత్రాంగాల ద్వారా న్యాయం జరిగేలా చూస్తామని, ప్రతి వ్యక్తిని గౌరవంగా చూస్తామని, వివక్ష బెదిరింపులు వేధింపులు లేని కార్యాలయ వాతావరణానికి దోహదపడతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ జి.సరిత. ఎ.ఝాన్సీ ఎం.సువర్ణ వసంత ఆర్పిలు కె.రజిత.జి.అరుణ, మాధవిలత, షాహెద, ఝాన్సీ,అంగన్వాడి హెల్పర్స్ స్వరూప రాణి, సునీత, నాగమ్మ కిశోర బాలికలు తల్లిదండ్రులు యువకులు వార్డ్ పెద్దలు పాల్గొన్నారు

## అధైర్య పడొద్దు ప్రతి రైతు దాన్యపుగింజలను
# కొనుగోలు చేస్తాం,ప్రభుత్వ విప్



**తుర్కపల్లి, మే 27 ప్రభాతసూర్య :** రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజలు కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం కు దాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిలువ ఉంచిన ధాన్యం తడవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రభుత్వ విప్ వెంటనే కొనుగోలు కేంద్రానికి చేరుకొని రైతులతో మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎలాంటి అధైర్యానికి గురికా వద్దని ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని భరోసాని ఇచ్చారు. అకాల వర్షాల వల్ల రైతులు ఎన్నో కష్టాలు పడుతున్నారని, రైతు శ్రమ వృధా కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. దాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా వెంటనే అదనపు లారీలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు నూతనంగా వంగా పెల్లి గోదాములో దాన్యం నిల్వ చేసేందుకు వెసులుబాటు కల్పించడం జరిగిందని లారీ కాంట్రాక్టర్లతో మాట్లాడి బొమ్మలరామారం, తుర్కపల్లి మండలాల్లో ఉన్న ధాన్యాన్ని అదనపు లారీలతో లోడు చేసి వంగపల్లి గోదాంలో ఆన్ లోడ్ చేయవలసిందిగా తెలిపారు. రైతులు రోజులు తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద నిరీక్షించాల్సిన పరిస్థితి రాకూడదని ధాన్యం త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేసినట్టు తెలిపారు .రైతుల ధాన్యం కొనుగోలు ప్రక్రియలో గోదాం వద్ద అన్లోడ్ విషయంలో ఏ అధికారి, ఏ కాంట్రాక్టు నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని అన్నారు. వర్షాలకు తడిసిన ధాన్యం విషయంలో కూడా రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని అన్నారు .ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వ విప్పుకు తమ సమస్యలను వివరించగా వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులు నష్టపోకుండా అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, తాసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచులు సోముల వెంకటేశం, భూక్య రాజారాం నాయక్, ధరావత్ రమేష్ ,నాయక్ బానోతు బుల్లి వీరన్న, నాయకులు ధనావత్ భాస్కర్ నాయక్ ,దేవరుప్పల ఐలయ్య, రామగోని వెంకటేష్ గౌడ్, రైతులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు సమాన న్యాయం

**చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేతకు మహిళా కమిషన్ సభ్యురాలి బాధ్యతలు**



**పటాన్చెరు, మే 22,ప్రభాత సూర్య :** తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమాన న్యాయం చేస్తోందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ వారసత్వాన్ని గౌరవిస్తూ ఆమె మనవరాలు చిట్యాల శ్వేతను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించడం ఆనందదాయకమని అన్నారు. మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమితులైన చిట్యాల శ్వేత బుధవారం చిట్కుల్‌లోని నీలం మధు ముదిరాజ్ కార్యాలయాన్ని మర్యాదపూర్వకంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, మిఠాయిలు అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు, సాయుధ పోరాట యోధులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం చాకలి ఐలమ్మ కుటుంబానికి సముచిత స్థానం కల్పిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు చిట్యాల శ్వేతకు మహిళా కమిషన్ సభ్యురాలి బాధ్యతలు అప్పగించడం ద్వారా తన నిబద్ధతను నిలబెట్టుకున్నారని కొనియాడారు. ఇది బహుజన వర్గాలకు, ముఖ్యంగా రజక సమాజానికి దక్కిన గౌరవమని అభిప్రాయపడ్డారు.అనంతరం చిట్యాల శ్వేత మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. తనను అభినందించిన నీలం మధు ముదిరాజ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.చాకలి ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవలో ముందుకు సాగుతానని పేర్కొన్న ఆమె, గతంలో చిట్కుల్‌లో ఏర్పాటు చేసిన ఐలమ్మ కాంస్య విగ్రహ ఆవిష్కరణను గుర్తుచేసుకున్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత, హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.

# కూకట్‌పల్లి డిపోకు 60 ఎలక్ట్రిక్ బస్సులు

### మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఘన ప్రారంభం

### ప్రజా రవాణాలో కొత్త అధ్యాయం.. కాలుష్య రహిత నగర దిశగా కీలక అడుగు




**కూకట్‌పల్లి, మే 27 (ప్రభాత సూర్య) :** హైదరాబాద్ నగర ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునికంగా, పర్యావరణ హితంగా తీర్చిదిద్దే దిశగా కూకట్‌పల్లి డిపోకు 60 నూతన ఎలక్ట్రిక్ బస్సులను కేటాయిస్తూ ఘన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్టీసీ వ్యవస్థలో పలు కీలక సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో ఇప్పటికే 545 ఎలక్ట్రిక్ బస్సులు సేవలందిస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా మరో 2,200 ఈవీ బస్సులను ప్రవేశపెట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. హైదరాబాద్ నగర పరిధిలో కొత్త కాలనీలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజా రవాణా వ్యవస్థను కూడా అదే స్థాయిలో విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన, కాలుష్య రహిత, ఆధునిక రవాణా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తోందని బండి రమేష్ తెలిపారు. త్వరలోనే పెండింగ్ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గిందని, కొత్త బస్సుల కొనుగోలు ద్వారా మహిళలను ప్రజా రవాణా వ్యవస్థలో భాగస్వాములుగా నిలబెట్టామని పేర్కొన్నారు. మహిళల భద్రత, సౌకర్యం, భాగస్వామ్యం పెంపు కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. కూకట్‌పల్లి డిపో విస్తరణలో భాగంగా ఐదు ఎకరాల స్థలంలో కొత్త డిపో ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చి కూకట్‌పల్లి ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో కాలుష్య రహిత ప్రజా రవాణా కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈవీ బస్సుల ప్రారంభంతో కూకట్‌పల్లి ప్రాంత ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, సురక్షితమైన, పర్యావరణ హితమైన ప్రయాణ సేవలు అందుబాటులోకి రానున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# త్యాగానికి మారు పేరు రమాబాయ్ అంబేద్కర్...కర్క శివశంకర్




**బాలానగర్, మే 27 (ప్రభాత సూర్య) :** గ్రేటర్ హైదరాబాద్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజనసంగం (ఏ.ఐ.ఏ.వై యస్)అధ్యక్షులు కర్కనాగరాజు ఆధ్వర్యంలో మాత రమాబాయ్ అంబేద్కర్ 91వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. మూసాపేట్ గూడ్సషెడ్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్కశివశంకర్ విచ్చేసి రమబాయ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కర్క నాగరాజు మాట్లాడుతూ మాత రమబాయ్ అంబేద్కర్ అంటే ఒక త్యాగం, ఒక పోరాటం ప్రతి మగాడి విజయం వెనకాల ఒక మహిళా ఉంటుంది అనేదానికి రమబాయ్ జీవితమే ఉదాహరణ. చిన్న తనంలోనే అంబేద్కర్ ను బొంబాయి ఫిష్ మార్కెట్ లో వివాహం చేసుకొనే సమయానికి ఆమే వయస్సు తొమ్మిది సంవత్సరాలు ఉన్నత చదువుల కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ బరోడా మహారాజు సహకారంతో లండన్ కు వెళ్ళినప్పుడు ఇంటి భాధ్యత తీసుకొని పిడుకలు అమ్మి కుటుంబంతో బాటు వచ్చిన డబ్బులు అంబేద్కర్ చదువులకు పంపేదని, రమబాయ్ కి పుట్టిన ఐదు మంది సంతానంలో నలుగురు పిల్లల మందులకు డబ్బులు లేక చిన్నతనంలోనే అనారోగ్యంతో మరణిస్తే ఏమాత్రం అధైర్యం పడక బడుగు, బలహీనవర్గాల ప్రజల కోసం, హక్కుల కోసం తమ కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగమూర్తి రమబాయ్ అంబేద్కర్ అని వారు తెలిపారు. తన కొడుకు చనిపోయినప్పుడు బాబాసాహెబ్ చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి చూస్తూ తన కొంగును చింపి కొడుకు శవం మీద కప్పి ,తమ పరిస్థితిని ఎదుటివారికి చూపించకుండా జాగ్రత్త పడిన విషయం తెలిస్తే బాబాసాహెబ్ కోసం ఆమె పడిన ఆవేదన ఇట్టే అర్థం అవుతుంది. ఆమె జీవిత కాల కష్టమే ఈ రోజున రాజ్యాంగం ద్వారా అనుభవిస్తున్నారని అనడంలో సందేహం లెదు. చివరికి ఈ పోరాటం లో అలిసి జబ్బుపడి చివరగా 1935 మే 27వ తేదీన విషజ్వరంతో మరణించింది. చనిపోయే సమయానికి ఆమె వయస్సు 35 సంవత్సరాలు అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్కడాకయ్య, ఓబీసీ రాష్ట్ర నాయకులు భాశెట్టి నర్సింగరావు, ప్రకాష్ ముదిరాజ్, కర్క శివశంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గురజాల రాజు, కర్క నర్సింగరావు, బి.ఆర్.ఎస్ మహిళా నాయకురాలు శారదా, గురజాల నాగరాజ్, హెచ్.ఎ.ల్ యూనియన్ నాయకులు సురేష్, వడ్డే నాగార్జున, ఐ.సి.డి కంటైనర్స్ యూనియన్ నాయకులు జగన్, పాషా, కృష్ణయ్య, రాజనర్సింహ, గ్యానం, బొమ్మర్ది విజయ్,కర్కమహేష్, గురజాల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సహకారంతో చివరి దశకు ధాన్యం కొనుగోలు: బైరోజ్ బ్రహ్మచారి



**నల్గొండ ప్రభాత సూర్య:** జొన్నలగడ్డలగూడెంలో ప్రశాంతంగా సాగుతున్న ప్రక్రియ ఆలస్యం జరిగిన దాన్యం సేకరించడం ఆగదు సెంటర్ నిర్వాహకులు భైరోజు బ్రహ్మచారి యాసంగి ధాన్యం కొనుగోలులో భాగంగా తిప్పర్తి మండలం జొన్నలగడ్డగూడెం గ్రామంలో పిఏసిఎస్ సెంటర్ ఆధ్వర్యంలో 48 లారీల ధాన్యం సేకరించడం జరిగిందని, మరో రెండు రోజుల్లో చివరి దశలో నాలుగు లారీల ధాన్యంసెకరణకు సిద్ధంగా ఉందని, ప్రభుత్వ నిబంధన ప్రకారం అధికారుల పర్యవేక్షణలో రైతుల సమక్షంలో, తూకం వేయడం జరిగిందని అన్నారు. లారీల కొరత ఉండటంతో దానం సేకరణ ఆలస్యం జరిగిందని, రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా చివరి గింజ వరకు ధాన్యం సేకరిస్తామని అన్నారు. సహకరించిన ప్రభుత్వానికి, అధికారులకు రైతులకు మిల్లర్లకు సిబ్బందికి సెంటర్ ఇన్చార్జి బ్రహ్మచారి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో సాంప్రదాయ పంటలు, వేసుకొని రైతులు ఆర్థికంగా ఎదగాలని అదేవిధంగా పంట మార్పిడి వలన భూసారం పెరుగుతుందని సూచించారు. వచ్చే ఖరీఫ్ కొనుగోలులో ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకొని రైతులకు సరైన సమయంలో దాన్యం సేకరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు పని వేళలు

### రద్దీని తట్టుకునేందుకు ప్రభుత్వం చర్యలు

హైదరాబాద్,మే27: రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. మే 29 నుంచి జూన్ 3 వరకు అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు పని వేళలు అమలు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉదయం 9:30 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను కూడా పెంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే మరికొన్ని రోజులు కూడా అదనపు సేవలు కొనసాగించే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. రిజిస్ట్రేషన్ పక్రియలో వేగం, పారదర్శకత పెంచడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయాలతో సమన్వయం పెంచి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సౌకర్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## మొదటిరోజు మహానాడు ముగింపు

### 12 కోట్ల విరాళాలు సమకూరినట్లు ప్రకటన

అమరావతి,మే27: టీడీపీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మహానాడు తొలి రోజు బుధవారం ముగిసింది. తొలిరోజు మహానాడులో వివిధ తీర్మానాలపై 48 మంది నేతలు ప్రసంగించారు. ఈ రోజు తెలుగుదేశం పార్టీకి దాదాపు రూ.12 కోట్లు విరాళంగా నేతలు అందజేశారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతలు పార్టీకి రూ.5 కోట్లు విరాళంగా ఇచ్చారు. పార్టీకి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఎమ్మెల్యే భాష్యం రామకృష్ణలు రూ. కోటి చొప్పున విరాళంగా ఇచ్చారు.అలాగే మహానాడులో తొలిసారి ట్రాన్స్‌జెండర్‌కు ప్రసంగించే అవకాశాన్ని పార్టీ కల్పించింది. ఈ మహానాడు వేదికగా గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి పీఏ ట్రాన్స్‌జెండర్ వర్షిణీ ప్రసంగించింది. పార్లమెంట్ బిల్లుతో సంబంధం లేకుండా వచ్చే ఎన్నికల్లో 33 శాతం సీట్లు మహిళలకు కేటాయిస్తామని టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఈ ప్రకటనపై సర్వత్రా చర్చ నడుస్తోంది. లోకేష్ తాజా ప్రకటనపై పార్టీలోని నేతలతో పాటూ కేడర్ కూడా స్వాగతిస్తున్నారు.



## అయ్యప్ప స్వామి దేవాలయా నిర్మాణానికి 51001 రూపాయల విరాళం......

**ప్రభాత సూర్య చండూర్:** చండూరు మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మితమైతున్న అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణం కోసం తమ వంతు సహాయంగా చండూర్ మున్సిపాలిటీకి చెందిన రాపోలు నారాయణవారి కుమారుడు రూప కరుణాకర్ దంపతులు దేవాలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు కు51001 రూపాయలను అందజేశారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు డీలర్ వెంకన్న, రాపోలు సత్యనారాయణ,ఐత రాజు మల్లేష్, గొట్టిపర్తి చంద్రశేఖర్, ఏలే చంద్రశేఖర్, బోడ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి-65పై ప్రమాదాల నివారణకు అధికారుల సంయుక్త పరిశీలన

### ఏసీపీ కూకట్‌పల్లి ట్రాఫిక్ కె. వెంకటయ్య



**కూకట్‌పల్లి, మే 27 (ప్రభాత సూర్య) :** జాతీయ రహదారి-65 పరిధిలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న బ్లాక్ స్పాట్స్‌పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక పరిశీలన నిర్వహించారు. ఏసీపీ కూకట్‌పల్లి ట్రాఫిక్ కె. వెంకటయ్య ఆధ్వర్యంలో ట్రాఫిక్, మున్సిపల్, రవాణా శాఖల అధికారులు సంయుక్తంగా ప్రమాద ప్రాంతాలను సందర్శించి ప్రమాదాలకు దారితీసే కారణాలను విశ్లేషించారు.ఈ పరిశీలనలో సైబరాబాద్ మున్సిపల్ అధికారులు మౌనిక (డిఈఈ, అల్విన్ సర్కిల్), శ్రావణి (ఏఈఈ, కూకట్‌పల్లి సర్కిల్), రమేష్ (డిఈఈ, ముసాపేట్ సర్కిల్), మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనుబాబు, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ శేఖర్ రెడ్డి, ఎస్సై రామకృష్ణ, ఆర్టీఏఎం సెల్‌కు చెందిన పీసీ రాజు, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు. అధికారులు మెట్రో పిల్లర్ నంబర్లు 740 నుంచి 763 వరకు, 824 నుంచి 841 వరకు, అలాగే 874 నుంచి 896 వరకు ఉన్న ప్రమాద ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రహదారి నిర్మాణ లోపాలు, ట్రాఫిక్ ఒత్తిడి, సిగ్నలింగ్ సమస్యలు, వాహనాల వేగం తదితర అంశాలను సమీక్షించి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు రహదారి భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు బలోపేతం చేయడం వంటి అంశాలపై అధికారులు సూచనలు చేసినట్లు తెలిపారు.

## మిర్యాలగూడ పట్టణంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేసినఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ మే 27:- (ప్రభాత సూర్య) :** రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత, వారి ఆత్మగౌరవానికి పెద్దపీట వేస్తూ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మిర్యాలగూడ పట్టణంలోని 40, 41వ వార్డులలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ ల ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మన ప్రభుత్వం, పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనే సంకల్పంతో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. పట్టణంలోని మహిళలకు స్వయంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు.రాష్ట్రంలో ప్రతి మహిళా ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలనేదే మన ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా నుంచి మహిళల, పేదల సంక్షేమమే లక్ష్యంగా సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలను రు.5 లక్షల నుంచి 10 లక్షల వరకు పెంచిందన్నారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకురానుందన్నారు. అర్హులైన ప్రతి మహిళకూ సంక్షేమ పథకాలు అందేలా శాసనసభ్యుడిగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇస్తున్నానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు అధికారులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ నేత వెంకట్రాములకు నివాళులర్పించిన ఎమ్మెల్సీ

**వేములపల్లి మే 27 ప్రభాత సూర్య న్యూస్:** వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత దేశబోయిన వెంకట్రాములు( 76) అనారోగ్యానికి గురై మరణించారు. బుధవారం తన నివాసంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ వెంకట్ రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి ఓదార్చారు.ఈ సందర్భంగా వెంకట్ రాములు కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలికాంతారెడ్డి, సర్పంచులు పిల్లల సందీప్,ఎలికంటి భరత్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి, ఉప సర్పంచ్లు షాలెం రాజు గంట స్వాతి నరసయ్య, నాయకులు వల్లంపట్ల వెంకన్న, పెరుమాండ్ల నగేష్,బచ్చు జానయ్య,కోడిదల శంకర్, చింతకాయల వీరేందర్,వాకిటి బిక్షం, కోల మల్లయ్య, కోల సైదులు,మెరుగు అనిల్ ,మేరుగు అరుణ్, నరేష్, పెరపాక సతీష్,ముత్యాల సతీష్, గౌరోజు అశోక్, బచ్చు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు కాంగ్రెస్ టౌన్ అధ్యక్షునిగా కొంతం దయాకర్ రెడ్డి



**పెబ్బేరు మే 27 ప్రభాత సూర్య:** తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి మరియు వనపర్తి జిల్లా అధ్యక్షుడు కె. శివసేనారెడ్డి సిఫార్సుతో పెబ్బేరు మండలం కాంగ్రెస్ టౌన్ అధ్యక్షునిగా కొంతం దయాకర్ రెడ్డి ని ప్రభుత్వ నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారునూతన అధ్యక్షులు కొంతం దయాకర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పెబ్బేరు పట్టణ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన టిపిసిసి అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ గారికి,వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, జిల్లా అధ్యక్షులు కె. శివసేనారెడ్డి వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తాను. సీనియర్ నాయకుల సలహాలు, కార్యకర్తల సహకారంతో పెబ్బేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తానని ఆయన అన్నారు పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి, మౌలిక వసతుల కల్పనకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు ఈ నియామకంపై పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ టౌన్ అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా ఆర్థిక స్వావలంబనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే మేఘారెడ్డి.

వనపర్తి: మహిళా ఆర్థిక స్వావలంబనే పరమావధిగా... తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందనీ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సమైక్య ఆవరణలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ముందుగా మహిళా సమాఖ్య భవనంలో నూతనంగా ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ హాల్ను ఆయన ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో మహిళలకు భావన వంటిపై రుణాలు ఇచ్చారని.నేడు రేవంత్ రెడ్డి పాలనలో మహిళలను మహారాణులుగా చేయాలన్న ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలు ఇస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మహిళా సంఘాలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి సంతకం మహిళలు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేసే ఫైల్ పైనే సంతకం చేశారని ఆయన గుర్తుకు చేశారు.ఈ ఉచిత ప్రయాణం ద్వారా కేవలం వనపర్తి నియోజకవర్గం సంబంధించి ఇప్పటివరకు 30 కోట్ల 32 లక్షల రూపాయలు ప్రభుత్వానికి చెల్లించిందని ఆయన వివరించారు.1996లో మహిళా సంఘాలు ఏర్పాటు అయ్యాయని అప్పుడు కేవలం 10 వేల రూపాయలు మాత్రమే మహిళా సంఘాలకు రుణంగా ఇచ్చేవారని నేడు 20 లక్షల రూపాయలు మహిళా సంఘాలకు వడ్డీ లేకుండా రుణం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మహిళా సంఘాలకు ప్రత్యేక గ్రామంలో మహిళా సంఘం భవనం ఉండేలా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా 12,700 మహిళా సంఘాల భవన నిర్మాణాలను చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు.కేవలం వనపర్తి నియోజకవర్గంలో 104 మహిళా సంఘం భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మహిళా సంఘంలోని మహిళలకు 10 లక్షల బీమా కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఇప్పటివరకు 6000 సంఘాలకు 324 కోట్ల రూపాయల రుణాలు ఇచ్చినట్లు వారి తెలిపారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్ర చిన్నారులకు మంజూరైన యూనిఫారం లను చిన్నారులకు అందజేశారు.నిరవధిక నిరసనలు చేపట్టిన వివో ఏలు జూన్ రెండో తారీకు వరకు సమయమైన పాటించాలని జూన్ రెండు తర్వాత ప్రభుత్వంతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం డిఆర్డిఓ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యే సందర్శించారు. వారు చేసిన ఉత్పత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు మహిళా అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతైనా సహాయ సహకారుల అందిస్తుందని స్వయం సహాయ కోత్పత్తులపై మృతి సారించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# రైతులను ఓదార్చి అధైర్య పడొద్దు అండగా ఉంటాం

## చివరి గింజ కొనేంతవరకు రైతుల పక్షానపోరాడుతాము..మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





**పెబ్బేరు మే 27 ప్రభాత సూర్య :** పెబ్బేర్ మండలంలో గుమ్మడం,పాత సుగూరు,రంగాపురం,పెబ్బేరు లో పర్యటించి తడిసిన,మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించి రైతులను ఓదార్చి అధైర్య పడొద్దు అండగా ఉంటానని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి మాట్లాడుతూ సకాలములో యూరియా లేక,కరెంట్ సరఫరా లేక,రైతు భరోసా లేకున్నా ఓర్చుకొని ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు కొనుగోలు లేక పడిగాపులు కాస్తూ రైతులు విలవిలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అష్టకష్టాలు పడి ధాన్యం తరలిస్తే క్వింటాలుకు 10కిలోల తరుగు తీస్తూ రైతులను జలగల లాగ పీడిస్తున్నారని దుయ్యబట్టారు. వెంటనే తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేసి వారంలోపల రైతులను ప్రభుత్వం ఆదుకోకపోతే రైతుల పక్షాన పోరాడుతాము ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం.రాములు, టౌన్ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, శ్రీరంగాపూర్ సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు ,పెద్దింటి.వెంకటేష్. ఎం.రాజశేఖర్,కృష్ణా రెడ్డి,ఎద్దుల సాయి,ఎల్లారెడ్డి, గోవిందు నాయుడు . సర్పంచ్ యాదమ్మ. పరుశరాముడు.మాజీ సర్పంచులు. వెంకటేష్ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తడిసిన వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

### రైతుల గోస పట్టించుకోండి అయ్యా

### డీఎస్ఓను గుడ్డిగా నమ్ముతున్న కలెక్టర్

### బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్






**పెబ్బేరు మే 27 ప్రభాత సూర్య:** ధాన్యం కొనుగోలులో జిల్లా యంత్రాంగం పూర్తిగా విఫలం అయిందని బిసి పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ మండిపడ్డారు. బుధవారం పెబ్బేరు మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన అనంతరం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సివిల్ సప్లయ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల జిల్లాలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అదేవిధంగా డిఎస్ఓ కాశీ విశ్వనాథ్ తీరుతో ప్రభుత్వశీ అప్రతిష్ట పాలవుతుందన్నారు.రైతులు ఎన్ని ఎకరాలలో వరి పంట పండిస్తున్నారో, ఎన్ని మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందో, వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ఎక్కడ దింపుకోవాలో అనే ముందస్తు నివేదికలు లేకుండానే డిఎస్ఓ గుడ్డిగా వ్యవహరించడం వల్ల నేడు రైతులు హరిగోస పడుతున్నారని దుయ్యబట్టారు. కమిషన్ల కోసం పనిచేస్తున్న డీఎస్ఓ పైసలతో బియ్యం బుక్కుతారా అనే సందేహాన్ని వెలిబుచ్చారు100% సీఎంఆర్ బకాయిలు చెల్లించిన మిల్లులకు ధాన్యం కేటాయించాలని స్వయానా డైరెక్టర్ చెప్పినా జిల్లాలో అమలు కావటం లేదన్నారు.ఇప్పటికైనా కలెక్టర్ గారు మేల్కొని జిల్లాలో 100% సీఎంఆర్ బకాయిలు చెల్లించిన 36 రైస్ మిల్లులకు అనుమతులు ఇచ్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యను తక్షణమే పరిష్కరించి, తడిసిన ప్రతి గింజలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఇంత జరుగుతున్న డీఎస్ఓను కలెక్టర్ వెనకేసుకురావడం లో ఆంతర్యం ఏమిటని తక్షణమే జిల్లా కలెక్టరును బదిలీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకముందే సమీక్షలు నిర్వహించాల్సిన మంత్రి, ఎమ్మెల్యేలు ఇప్పుడు సమీక్షలు నిర్వహిస్తే ఏం లాభమని నిలదీశారు.డీఎస్ఓను సస్పెండ్ చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించినప్పటికీ తన ఆదేశాలను సైతం కలెక్టర్ బేఖాతారు చేస్తుంటే సామాన్యుల పరిస్థితి ఏంటని అసహనం వ్యక్తం చేశారు. స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ నుంచి అండర్ టేకింగ్ అనుమతి తీసుకోకుండానే, మిల్లులలో ఫంక్షన్ హాళ్లలో ధాన్యం దిగుమతి చేయడం వెనుక బాధ్యత ఎవరు వహిస్తారని ప్రశ్నించారు.ఇటీవలే జిల్లాలో రెండు రైస్ మిల్లులలో దాదాపు రూ.9 కోట్లకు పైగా ధాన్యం బస్తాలు మాయమైన సంగతి ఆయన గుర్తు చేశారు. మరి ముఖ్యంగా ట్రాన్స్ పోర్ట్ విషయంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా విఫలమైందని, జిల్లాలోని తొమ్మిది సెక్టార్లకు సంబంధించి లారీ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టు కేటాయించడంలోనే అతిపెద్ద కుంభకోణం చోటు చేసుకుందని, కుంభకోణం వెనుక అందరి హస్తం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులకు కలెక్టరుకు తెలియకుండానే ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టు అప్పగించారా అంటూ, 9 సెక్టార్లలో కలిపి 360 లారీలు చూపిస్తారా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వివి గౌడ్, శ్రీధర్ రెడ్డి, అప్రోజ్, ధర్మేంద్ర సాగర్, హనుమంత్ రెడ్డి, రామన్ గౌడ్, రమేష్, రాజగౌడ్, ఆస్కని రమేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సవాయిగూడెంలో రూ. 4 కోట్లతో సోలార్ ప్లాంట్.ఏర్పాటు.

### పనులను పరిశీలించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

వనపర్తి.: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన మహిళా వారోత్సవాల సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డివనపర్తి మండలం సవాయిగూడెం గ్రామంలో రూ. 4 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్లాంట్ పనులను బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర సర్కార్ ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు.వనపర్తి జిల్లాలో మొదటగా వనపర్తి మండలంలోని సవాయిగూడెం మరియు ఆత్మకూరు మండలాలకు ఈ సోలార్ ప్లాంట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందని వడ్డీ లేని రుణాలను, ఆర్టీసీ బస్సులకు ఓనర్లను, అమ్మ ఆదర్శ పాఠశాలకు చైర్మన్గా, డీజిల్ బంకులకు ఓనర్లుగా, పాఠశాల విద్యార్థులకు బట్టలు కుట్టి వారిగా, పాఠశాలలో వంటలు చేసేవారిగా, క్యాంటీన్ నడిపేవారీగా, మహిళల పేరుపై రైసుమిల్ల ఏర్పాటు, గోదాంల నిర్మాణం, ఇలాంటి అనేక కార్యక్రమాలను చేపట్టి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.రెండేళ్ల కాలంలో ఇచ్చిన హామీలే కాకుండా కొత్త హామీలను కూడా అమలు చేశామని.మిగతా హామీలు కూడా వెంటనే నెరవేరుస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారుపదేళ్లు పాలనలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ సొంత బిడ్డను ఇంటిలో నుంచి తరిమేసే పరిస్థితి ఉందని అలాంటివారు రాష్ట్ర లోని మహిళలు అభివృద్ధిని ఎందుకు కోరుకుంటారు అని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ఎన్నో చేస్తుందని రానున్న కాలంలోనూ కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ దీవించాలని కోరారు.కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిమ్యా నాయక్, డిఆర్డిఓ ఉమాదేవి, మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, గ్రామాల సర్పంచులు మహిళా సంఘం సభ్యురాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రత్యేక సదస్సు: జేసి నూరుల్లా ఖామర్

**తుగ్గలి:** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రత్యేక సదస్సును ప్రభుత్వం ఏర్పాటు చేసిందని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్లా ఖామర్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ను పత్తికొండ రెవిన్యూ డివిజనల్ అధికారి ఓబులేసు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జేసీ పాల్గొని, ప్రజల నుండి వినతులను స్వీకరించారు.గుత్తి ఎర్రగుడి,జొన్నగిరి, పగిడిరాయి గ్రామములు,వాటి మజరా గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని,భూ సమస్యలు మరియు ఇతర సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పించారు.జియో మైసూర్ సర్వీసెస్ ( ఇండియా ) ప్రైవేట్ లిమిటెడ్ వారి జొన్నగిరి గోల్డ్ మైన్స్ జనరల్ మేనేజర్ బాలాజీ,పిఆర్ఓ రాజేష్ లు సమావేశంలో పాల్గొన్నారు.జియో మైసూర్ సర్వీసెస్ ( ఇండియా ) ప్రైవేట్ లిమిటెడ్ వారి జొన్నగిరి గోల్డ్ మైన్స్ వారు భూములకు లీజు,విద్యుత్ స్థంబాల పరిహారం ఇవ్వాలని పలువురు బాధిత రైతులు జేసీ కి విన్నవించుకున్నారు.భూ సర్వేకు సంబందించి 10,రెవిన్యూ కు సంబందించి 19,ఎంపీడీఓ పరిధిలోకి 3, మొత్తం 32 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ రవి తెలిపారు.గుత్తి ఎర్రగుడి, జొన్నగిరి,పగిడిరాయి గ్రామములు వాటి మజరా గ్రామాలలోని ఈ సమస్యలన్నీ పరిస్కారం అయ్యేంత వరకు ప్రతి బుధవారం ప్రత్యేకంగా సదస్సు ఏర్పాటు చేస్తున్నామని ఆర్డీఓ ఓబులేసు తెలిపారు.ఈ కార్యక్రమంలో హోసింగ్ డిఈ ఆదినారాయణ,రీ సర్వే డిటి మధుమతి,మండల విధ్యాధికారి రమా వెంకటేశ్వర్లు గౌడ్,ఎంపీడీఓ విశ్వమోహన్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి,విద్యుత్ శాఖ ఏఈ సుజాత,డిప్యుటీ తహసీల్దార్ సుదర్శన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు, మండల సర్వేయర్ సుధాకర్,సీనియర్ సహాయకుడు సుధాకర్ రెడ్డి, ఏ ఎస్ ఓ రామాంజనేయులు,ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ అమర్నాథ్,పశు వైద్య అధికారి బాలకృష్ణ,వీఆర్వో లు కాశీ రంగస్వామి, రంగన్న,స్వరూప్,రాజేశ్వరి,పంచాయతీ కార్యదర్శులు నారాయణ స్వామి,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మీ భార్య, లవర్‌కి ముద్దు ఇస్తున్నారా? తస్మాత్ జాగ్రత్త..



ఒక కొత్త అధ్యయనం చాలా కాలంగా అనుమానించబడుతున్న ఒక సంబంధానికి బలం చేకూర్చింది. కిస్సింగ్ డిసీజ్ అని పిలవబడే ఇన్ఫెక్షన్‌తో బాధపడిన వ్యక్తులు తర్వాత జీవితంలో మల్టీపుల్ స్కెర్లోసిస్(ఎంఎస్) అభివృద్ధి చెందే అవకాశం సాధారణ వ్యక్తుల కంటే సుమారు మూడు రెట్లు ఎక్కువగా ఉంటుందని తేలింది. ఒక కొత్త అధ్యయనం చాలా కాలంగా అనుమానించబడుతున్న ఒక సంబంధానికి బలం చేకూర్చింది. కిస్సింగ్ డిసీజ్ అని పిలవబడే ఇన్ఫెక్షన్‌తో బాధపడిన వ్యక్తులు తర్వాత జీవితంలో మల్టీపుల్ స్కెర్లోసిస్(ఎంఎస్) అభివృద్ధి చెందే అవకాశం సాధారణ వ్యక్తుల కంటే సుమారు మూడు రెట్లు ఎక్కువగా ఉంటుందని తేలింది. కిస్సింగ్ డిసీజ్ అని పిలవబడే ఇన్ఫెక్షన్‌తో బాధపడిన వ్యక్తులు తర్వాత జీవితంలో మల్టీపుల్ స్కెర్లోసిస్(ఎంఎస్) అభివృద్ధి చెందే అవకాశం సాధారణ వ్యక్తుల కంటే సుమారు మూడు రెట్లు ఎక్కువగా ఉంటుందని తేలింది. ఈ వ్యాధి సాపేక్షంగా అరుదుగా ఉన్నప్పటికీ, ఈ అధ్యయనం ఆ వైరస్ వైపు మరింత దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. కిస్సింగ్ డిసీజ్ అంటే ఏమిటి:వైద్యపరంగా దీనిని ఇన్ఫెక్షస్ మోనోన్యూక్లియోసిస్ అంటారు. సాధారణంగా మోనో అని పిలుస్తారు. ఇది ఎప్‌స్టీన్-బార్ వైరస్ వల్ల వచ్చే వైరల్ ఇన్ఫెక్షన్. ఇది లాలాజలం ద్వారా వ్యాపిస్తుంది కాబట్టి కిస్సింగ్ డిసీజ్ అని పేరు వచ్చింది. కిస్సింగ్‌తో పాటు గ్లాసులు, టీస్పూన్లు, టవల్స్ షేర్ చేయడం ద్వారా కూడా ఇది వ్యాపిస్తుంది. చాలా మంది జీవితంలో ఏదో ఒక దశలో ఐుదీఎని శరీరంలో గుర్తిస్తారు. కానీ యుక్త వయస్సు లేదా యవ్వనంలో ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు మాత్రమే మోనో లక్షణాలు తీవ్రంగా కనిపిస్తాయి. కిస్సింగ్ డిసీజ్ అంటే ఏమిటి:వైద్యపరంగా దీనిని ఇన్ఫెక్షస్ మోనోన్యూక్లియోసిస్ అంటారు. సాధారణంగా మోనో అని పిలుస్తారు. ఇది ఎప్‌స్టీన్-బార్ వైరస్ (ఐుదీఎ) వల్ల వచ్చే వైరల్ ఇన్ఫెక్షన్. ఇది లాలాజలం ద్వారా వ్యాపిస్తుంది కాబట్టి కిస్సింగ్ డిసీజ్ అని పేరు వచ్చింది. కిస్సింగ్‌తో పాటు గ్లాసులు, టీస్పూన్లు, టవల్స్ షేర్ చేయడం ద్వారా కూడా ఇది వ్యాపిస్తుంది. చాలా మంది జీవితంలో ఏదో ఒక దశలో ఐుదీఎని శరీరంలో గుర్తిస్తారు. కానీ యుక్త వయస్సు లేదా యవ్వనంలో ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు మాత్రమే మోనో లక్షణాలు తీవ్రంగా కనిపిస్తాయి. లక్షణాలు ఏమిటి:ఫ్లూ లేదా గొంతు ఇన్ఫెక్షన్‌తో గందరగోళం, తీవ్రమైన అలసట (ఈ అలసట చాలా వారాలు లేదా నెలల పాటు కొనసాగవచ్చు), జ్వరం, గొంతు నొప్పి, ముఖ్యంగా మెడలో లింఫ్ నోడ్స్ వాపు, కాలేయం, ప్లీహం వాపు (కొన్ని సందర్భాల్లో) లక్షణాలు ఏమిటి:ఫ్లూ లేదా గొంతు ఇన్ఫెక్షన్‌తో గందరగోళం, తీవ్రమైన అలసట( ఈ అలసట చాలా వారాలు లేదా నెలల పాటు కొనసాగవచ్చు), జ్వరం, గొంతు నొప్పి, ముఖ్యంగా మెడలో లింఫ్ నోడ్స్ వాపు, కాలేయం, ప్లీహం వాపు  కొత్త అధ్యయనం ఏమి చెబుతోంది: చాలా సంవత్సరాల పాటు రోగులను ఫాలో అప్ చేసిన అధ్యయనం ప్రకారం మోనో బాధపడినవారికి మల్టిపుల్ స్క్లెరోసిస్ వచ్చే అవకాశం సాధారణ వ్యక్తుల కంటే సుమారు 3 రెట్లు ఎక్కువ. అయితే సంపూర్ణ అవకాశం చాలా తక్కువగానే ఉంది (0.17% ఐం 0.07%). వైద్యులు ఇది కేవలం సంబంధం మాత్రమేనని, నేరుగా కారణం కాదని స్పష్టం చేస్తున్నారు. కొత్త అధ్యయనం ఏమి చెబుతోంది: చాలా సంవత్సరాల పాటు రోగులను ఫాలో అప్ చేసిన అధ్యయనం ప్రకారం మోనో బాధపడినవారికి మల్టిపుల్ స్క్లెరోసిస్ వచ్చే అవకాశం సాధారణ వ్యక్తుల కంటే సుమారు 3 రెట్లు ఎక్కువ. అయితే సంపూర్ణ అవకాశం చాలా తక్కువగానే ఉంది (0.17% ఐం 0.07%). వైద్యులు ఇది కేవలం సంబంధం మాత్రమేనని, నేరుగా కారణం కాదని స్పష్టం చేస్తున్నారు. ఎందుకు ఈ సంబంధం: ఈబీవీ(ఐుదీఎ) వైరస్ రోగనిరోధక వ్యవస్థలోని టీ-సెల్స్‌ను ఇన్ఫెక్ట్ చేస్తుంది. కొంతమందిలో ఇది శరీరాన్ని తన స్వంత నాడీ కవచాలు (మైలిన్)పై దాడి చేసేలా చేస్తుంది. ఇదే మల్టిపుల్ స్క్లెరోసిస్‌కు ప్రధాన కారణం.



# ఎండలో బయటికి వెళ్తున్నారా.. ఈ టిప్స్ పాటించకపోతే చర్మ సమస్యలు తప్పవు..!




వేసవిలో చర్మ సంరక్షణపై డాక్టర్ శ్రీకాంత్ సాతు సూచనలు, సన్‌స్క్రీన్, లైట్ మాయిశ్చరైజర్, కాటన్ దుస్తులు, ఎక్కువ నీరు, తేలిక ఆహారం, తక్కువ మేకప్ వాడాలని సూచించారు వేసవి వచ్చిందంటే చాలు.. చెమటలు, ఎండ, ఉక్కపోత మాత్రమే కాదు, చర్మ సమస్యలు కూడా వెంటాడటం ప్రారంభమవుతుంది. మండుతున్న ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే చర్మాన్ని కాపాడుకోవడం నిజంగా ఒక సవాల్‌గా మారుతుంది. వేడి, తేమ, డీహైడ్రేషన్ ఇలా అన్నీ కలిసి చర్మాన్ని ప్రభావితం చేస్తూ టానింగ్, చెమటకాయలు, దురదలు, మచ్చలు వంటి సమస్యలకు దారి తీస్తాయి. ఈ పరిస్థితుల్లో చర్మ సంరక్షణ ఎంత ముఖ్యమో నిపుణులు చెబుతున్నారు. హనుమకొండకు చెందిన డెర్మటాలజిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ సాతు సూచించిన జాగ్రత్తలు ఇప్పుడు చాలా మందికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. వేసవిలో బయటికి వెళ్లే ముందు సన్‌స్క్రీన్ ఉపయోగించడం తప్పనిసరి. సూర్యుడి నుంచి వచ్చే హానికరమైన యూవీ కిరణాల నుంచి రక్షించుకోవాలంటే 30 పైబడిన సన్‌స్క్రీన్‌ను ఎంచుకోవాలి. కేవలం ముఖానికే కాదు, చేతులు, మెడ, కాళ్లు వంటి ఎండ పడే ప్రతి భాగానికి అప్లై చేయడం అవసరం. ఒకసారి రాసుకున్నంత మాత్రాన సరిపోదు.. మూడు నుంచి నాలుగు గంటల తర్వాత మళ్లీ అప్లై చేయడం ద్వారా పూర్తి రక్షణ లభిస్తుంది. మీ సక్సెస్ చూసి సొంత వాళ్లే దూరమవుతున్నారా?.. చాణక్యుడు చెబుతున్న సీక్రెట్ ఇదే! కొన్నిసార్లు మనతో కలిసి నవ్వుతూ మాట్లాడేవారు కూడా మన విజయాన్ని చూసి లోలోపల రగిలిపోతుంటారు. అసలు మనుషులు ఎందుకు ఇలా ప్రవర్తిస్తారు? మన సంతోషం వారిని ఎందుకు అంతగా బాధిస్తుంది? ఈ ప్రశ్నలకు ఆచార్య చాణక్యుడు తన నీతి శాస్త్రంలో ఏనాడో అత్యంత లోతైన సమాధానాలను ఇచ్చారు. మనం ఒక అడుగు ముందుకు వేస్తుంటే, పది మంది మనల్ని వెనక్కి లాగాలని చూస్తుంటారు. ఇది ఈనాటి సమస్య కాదు, తరతరాలుగా వస్తున్న మానవ నైజం. మన చుట్టూ ఉండేవారు, మనతో కలిసి నవ్వుతూ మాట్లాడేవారు కూడా మన విజయాన్ని చూసి లోలోపల రగిలిపోతుంటారు. మనం కష్టపడి పైకి వస్తుంటే, దాన్ని చూసి ఆనందించాల్సింది పోయి, ముఖం చాటేయడం లేదా వింతగా ప్రవర్తించడం చేస్తుంటారు. అసలు మనుషులు ఎందుకు ఇలా ప్రవర్తిస్తారు? మన సంతోషం వారిని ఎందుకు అంతగా బాధిస్తుంది? ఈ ప్రశ్నలకు ఆచార్య చాణక్యుడు తన నీతి శాస్త్రంలో ఏనాడో అత్యంత లోతైన సమాధానాలను ఇచ్చారు. మనం ఒక అడుగు ముందుకు వేస్తుంటే, పది మంది మనల్ని వెనక్కి లాగాలని చూస్తుంటారు. ఇది ఈనాటి సమస్య కాదు, తరతరాలుగా వస్తున్న మానవ నైజం. మన చుట్టూ ఉండేవారు, మనతో కలిసి నవ్వుతూ మాట్లాడేవారు కూడా మన విజయాన్ని చూసి లోలోపల రగిలిపోతుంటారు. మనం కష్టపడి పైకి వస్తుంటే, దాన్ని చూసి ఆనందించాల్సింది పోయి, ముఖం చాటేయడం లేదా వింతగా ప్రవర్తించడం చేస్తుంటారు. అసలు మనుషులు ఎందుకు ఇలా ప్రవర్తిస్తారు? మన సంతోషం వారిని ఎందుకు అంతగా బాధిస్తుంది? ఈ ప్రశ్నలకు ఆచార్య చాణక్యుడు తన నీతి శాస్త్రంలో ఏనాడో అత్యంత లోతైన సమాధానాలను ఇచ్చారు . అదృష్టం అని కొట్టి పారేయడం చవితీ /ఆచార్య చాణక్యుడి విశ్లేషణ ప్రకారం.. అసూయ అనేది ఒక వ్యక్తిపై ఉండే ద్వేషం కాదు, అది వారి అంతర్గత బలహీనతకు నిదర్శనం. లోకంలో చాలా మంది తమ కష్టాన్ని నమ్ముకోరు కానీ ఎదుటివారి అదృష్టాన్ని మాత్రం నిరంతరం లెక్కిస్తుంటారు. ఒక వ్యక్తి రాత్రింబవళ్లు కష్టపడి ఒక ఉన్నత స్థితికి చేరుకున్నప్పుడు, చూసేవాళ్లకు కేవలం ఆ సక్సెస్ మాత్రమే కనిపిస్తుంది తప్ప దాని వెనుక ఉన్న శ్రమ కనిపించదు. అందుకే వారు తమ అశక్తతను కప్పిపుచ్చుకోవడానికి ఎదుటివారి విజయాన్ని 'అదృష్టం' అని కొట్టిపారేస్తుంటారు. అదృష్టం అని కొట్టి పారేయడం ఆచార్య చాణక్యుడి విశ్లేషణ ప్రకారం.. అసూయ అనేది ఒక వ్యక్తిపై ఉండే ద్వేషం కాదు, అది వారి అంతర్గత బలహీనతకు నిదర్శనం. లోకంలో చాలా మంది తమ కష్టాన్ని నమ్ముకోరు కానీ ఎదుటివారి అదృష్టాన్ని మాత్రం నిరంతరం లెక్కిస్తుంటారు. ఒక వ్యక్తి రాత్రింబవళ్లు కష్టపడి ఒక ఉన్నత స్థితికి చేరుకున్నప్పుడు, చూసేవాళ్లకు కేవలం ఆ సక్సెస్ మాత్రమే కనిపిస్తుంది తప్ప దాని వెనుక ఉన్న శ్రమ కనిపించదు. అందుకే వారు తమ అశక్తతను కప్పిపుచ్చుకోవడానికి ఎదుటివారి విజయాన్ని 'అదృష్టం' అని కొట్టిపారేస్తుంటారు.


# ఇంటి బాల్కనీలోనే నిమ్మ చెట్లు పెంచుకోవచ్చు..





ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాల్లో ఉక్కపోత గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ వేడిలో చల్లగా ఓ గ్లాసు నిమ్మరసం తాగితే ఎంతో ఉపశమనం లభిస్తుంది. అయితే ప్రతిసారీ మార్కెట్ నుంచి నిమ్మకాయలను కొనుగోలు చేయడం లేదా ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేయడం వల్ల సమయంతో పాటు డబ్బు కూడా వృథా అవుతుంది. దీనికి బదులుగా, మీకున్న చిన్న బాల్కనీలోనే సులభంగా ఓ నిమ్మ మొక్కను పెంచుకోవడం మంచిది. సరైన పద్ధతి ఫాలో అయితే ఇది చాలా సులువు. పండ్ల తోట పెంచడానికి పెద్ద పెరడే అవసరం లేదు, కుండీల్లోనూ పెంచొచ్చు. మరి మీ చేతులతో మీరే ఫ్రెష్ లెమనేడ్ ఎలా తయారుచేసుకోవచ్చో చూద్దాం. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాల్లో ఉక్కపోత గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ వేడిలో చల్లగా ఓ గ్లాసు నిమ్మరసం తాగితే ఎంతో ఉపశమనం లభిస్తుంది. అయితే ప్రతిసారీ మార్కెట్ నుంచి నిమ్మకాయలను కొనుగోలు చేయడం లేదా ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేయడం వల్ల సమయంతో పాటు డబ్బు కూడా వృథా అవుతుంది. దీనికి బదులుగా, మీకున్న చిన్న బాల్కనీలోనే సులభంగా ఓ నిమ్మ మొక్కను పెంచుకోవడం మంచిది. సరైన పద్ధతి ఫాలో అయితే ఇది చాలా సులువు. పండ్ల తోట పెంచడానికి పెద్ద పెరడే అవసరం లేదు, కుండీల్లోనూ పెంచొచ్చు. మరి మీ చేతులతో మీరే ఫ్రెష్ లెమనేడ్ ఎలా తయారుచేసుకోవచ్చో చూద్దాం. ఎందుకు పెంచాలి?...బయట కొనే నిమ్మకాయలు ఫ్రెష్‌గా ఉంటాయన్న గ్యారెంటీ లేదు. అదే ఇంట్లో పెంచుకుంటే కల్తీలేని రెగ్యులర్ సప్లై లభిస్తుంది. పైగా నిమ్మ పూల నుంచి వచ్చే సువాసన మీ బాల్కనీకి ఓ స్పెషల్ అట్రాక్షన్ ఇస్తుంది. సరైన మొక్కను ఎంచుకోవాలి...బాల్కనీ కోసం మేయర్ (మీవమతీ), పాండరోసా (గ్రాశీఅవతీశియ) లాంటి చిన్నగా పెరిగే లేదా అంటుకట్టిన (గ్రాఫ్టెడ్) నిమ్మ వెరైటీలు బెస్ట్. ఇవి కుండీల్లో సులువుగా పెరుగుతాయి. నమ్మకమైన నర్సరీకి వెళ్లి గ్రాఫ్టెడ్ ప్లాంట్ తెచ్చుకోవాలి. వీటికి కేర్ తక్కువ, పైగా త్వరగా కాయలు వస్తాయి. కుండీ సైజ్ ముఖ్యం...మొదట 12 నుంచి 16 అంగుళాల వెడల్పు ఉన్న కుండీలో నాటాలి. యువ మొక్కలకు ఇది కరెక్ట్ సైజ్. మొక్క ఎదుగుదలను బట్టి ఏడాది తర్వాత 18-24 అంగుళాల కుండీలోకి మార్చాలి. కుండీ అడుగున డ్రైనేజ్ హోల్స్ కచ్చితంగా ఉండాలి. లేకపోతే వాటర్ నిలిచి వేర్లు కుళ్లిపోతాయి. పర్ఫెక్ట్ సాయిల్ మిక్స్...నిమ్మ మొక్కకు కొద్దిగా ఆమ్ల (ఎసిడిక్) స్వభావం ఉన్న మట్టి కావాలి. 40 శాతం సాధారణ గార్డెన్ మట్టి, 40 శాతం కంపోస్ట్, 20 శాతం ఇసుక కలిపి వాడుకోవాలి. ఇలా చేస్తే గాలి, నీరు ఫ్రీగా మూవ్ అవుతాయి. నీటిని పట్టి ఉంచే బంకమట్టిని ఎట్టి పరిస్థితుల్లోనూ వాడొద్దు.

# వేసవిలో ఆవులు, గేదెలు పాలు ఎక్కువగా ఇవ్వాలంటే ఈ చిన్న ట్రిక్ ట్రై చెయ్యండి!



ఎండలు ముదురుతున్నాయని మీ పాడి పశువులు పాలు తగ్గించేస్తున్నాయా? పశువుల ఆరోగ్యం దెబ్బతినకుండా, పాల దిగుబడిని అమాంతం పెంచే ఈ 'మ్యాజిక్ ట్రిక్' ఏంటో ఇప్పుడే చూడండి! వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు కేవలం మనుషులకే కాకుండా పశువులకు కూడా ఎంతో ఇబ్బంది కలిగిస్తాయి. ఎండ తీవ్రత వల్ల పశువులు ఒత్తిడికి లోనై మేత సరిగ్గా తినవు. దీనివల్ల పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోతుంది. ఈ సమస్యను అధిగమించి, వేసవిలో కూడా పశువులను ఆరోగ్యంగా ఉంచడానికి నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు. వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు కేవలం మనుషులకే కాకుండా పశువులకు కూడా ఎంతో ఇబ్బంది కలిగిస్తాయి. ఎండ తీవ్రత వల్ల పశువులు ఒత్తిడికి లోనై మేత సరిగ్గా తినవు. దీనివల్ల పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోతుంది. ఈ సమస్యను అధిగమించి, వేసవిలో కూడా పశువులను ఆరోగ్యంగా ఉంచడానికి నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు. పాడి పశువుల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు: నీడ సౌకర్యం: పశువుల పాకపై ఎండుగడ్డి లేదా తాటి ఆకులను వేయడం ద్వారా లోపల చల్లగా ఉండేలా చూడవచ్చు. పాక చుట్టూ గోనె సంచులను కట్టి, వాటిని నీటితో తడపడం వల్ల వేడి గాలుల ప్రభావం తగ్గుతుంది. పాడి పశువుల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు: నీడ సౌకర్యం: పశువుల పాకపై ఎండుగడ్డి లేదా తాటి ఆకులను వేయడం ద్వారా లోపల చల్లగా ఉండేలా చూడవచ్చు. పాక చుట్టూ గోనె సంచులను కట్టి, వాటిని నీటితో తడపడం వల్ల వేడి గాలుల ప్రభావం తగ్గుతుంది. నీటి లభ్యత: వేసవిలో పశువులకు మునుపటి కంటే ఎక్కువ నీరు అవసరం. రోజూ కనీసం ఐదు నుంచి ఆరు సార్లు శుభ్రమైన, చల్లటి నీటిని తాగించాలి. నీటి తొట్లు నీడలో ఉండేలా చూసుకోవాలి. నీటి లభ్యత: వేసవిలో పశువులకు మునుపటి కంటే ఎక్కువ నీరు అవసరం. రోజూ కనీసం ఐదు నుంచి ఆరు సార్లు శుభ్రమైన, చల్లటి నీటిని తాగించాలి. నీటి తొట్లు నీడలో ఉండేలా చూసుకోవాలి. మేత సమయాల్లో మార్పు: ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు మేత వేయడం కంటే ఉదయం, సాయంత్రం చల్లటి వేళల్లో వేయడం ఉత్తమం. పచ్చి గడ్డిని ఎక్కువగా అందిస్తూ, దానాలో తగినన్ని ఖనిజ లవణాలు ఉండేలా చూసుకోవాలి. ఇంట్లో మట్టి కుండ పెట్టాలనుకుంటున్నారా? అందులో నీళ్లు పోసే ముందు ఇలా క్లీన్ చేయండి! ఇంట్లో మట్టి కుండ పెట్టాలనుకుంటున్నారా? అందులో నీళ్లు పోసే ముందు ఇలా క్లీన్ చేయండి! వేసవి కాలం రాగానే దాహార్తిని తీర్చుకోవడానికి ప్రతి ఇంట్లో మట్టి కుండ ప్రత్యక్షమవుతుంది. ఫ్రిజ్ నీటి కంటే కుండ నీరు ఎంతో ఆరోగ్యకరం, చల్లదనాన్ని ఇస్తుంది. అయితే కుండను శుభ్రం చేసేటప్పుడు చేసే చిన్న తప్పులు మీ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. రసాయనాలతో కూడిన సబ్బులు, డిటర్జెంట్లు వాడటం వల్ల మట్టి రంధ్రాలు వాటిని పీల్చుకుంటాయి. ఆ తర్వాత ఆ విషపూరిత అంశాలు మీరు తాగే నీటిలో కలుస్తాయి. అందుకే కుండను శుభ్రపరిచేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి. కొత్త కుండ సిద్ధం చేయడం: కొత్త కుండ కొన్నప్పుడు దానిని కనీసం 24 గంటలు నీటిలో నానబెట్టాలి. ఇలా చేయడం వల్ల రంధ్రాలు సర్దుకుని నీరు కారకుండా ఉంటుంది. వాడే ముందు కుండ చుట్టూ తడిచిన గోనె సంచి కడితే నీరు ఫ్రిజ్‌లో పెట్టినట్లే చల్లగా మారుతుంది. ఎండలో ఆరబెట్టాలి.



## ప్రభాస్ స్పిరిట్ వాయిదా.. మేకర్స్ క్లారిటీ..!

యానిమల్ బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తోన్న యాక్షన్ మూవీ స్పిరిట్. ఈ చిత్రంలో రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్నారు. వీరిద్దరి కాంబోలో వస్తోన్న మూవీపై అభిమానుల్లో భారీ అంచనలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రీ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. అయితే కొద్ది రోజులుగా ఈ మూవీ వాయిదా పడనుందని వార్తలొచ్చాయి. షెడ్యూల్‌లో మార్పుల వల్ల పోస్ట్‌పోన్ కానుందని టాక్ వినిపించింది. ఈ నేపథ్యంలోనే స్పిరిట్ మేకర్స్ స్పందించారు. ఈ చిత్రాన్ని వాయిదా వేసే ప్రసక్తే లేదని వెల్లడించారు. ముందుగా చెప్పినట్లుగానే వచ్చే ఏడాది మార్చి 5న విడుదలవుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రకటనతో ప్రభాస్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. టీ-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ బ్యానర్లపై పాన్ వరల్డ్ రేంజ్‌లో తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని ఎనిమిది భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఇందులో వివేక్ ఒబెరాయ్, ఐశ్వర్య దేశాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## జాన్వీ, శిఖర్ పహారియా పెళ్లి చేసుకోబోతున్నారంటూ ..

ప్రముఖ బాలీవుడ్ నటి జాన్వీ కపూర్, వ్యాపారవేత్త శిఖర్ పహారియాల పెళ్లిపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి నిర్మాత బోనీ కపూర్ తెరదించారు. జాన్వీ ప్రస్తుతం పెళ్లి చేసుకునే ఉద్దేశంలో లేదని, వస్తున్న వార్తలన్నీ పుకార్లేనని ఆయన తేల్చి చెప్పారు. వీరిద్దరూ గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో లేదా తిరుమల శ్రీవారి సన్నిధిలో వివాహం చేసుకోబోతున్నారంటూ కొంత కాలంగా నెట్టింట పెద్ద ఎత్తున వార్తలు హల్చల్ చేస్తున్నాయి. ఈ తరుణంలో బోనీ కపూర్ ఇచ్చిన క్లారిటీతో ఈ పుకార్లకు ప్రస్తుతానికి బ్రేక్ పడినట్లయింది. వ్యక్తిగత విషయాలను పక్కన పెడితే, జాన్వీ కపూర్ తన కెరీర్‌లో అత్యంత కీలక దశలో ఉన్నారు. ముఖ్యంగా టాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో ఆమె బిజీగా గడుపుతున్నారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన ఆమె నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది'పై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా 2026 జూన్ నెలలో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. శిఖర్ పహారియాతో తనకున్న బంధం గురించి గతంలో మాట్లాడిన జాన్వీ, అతని ఉనికి తనకు ఎంతో ధైర్యాన్ని మరియు భద్రతను ఇస్తుందని ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం ఆమె తన పూర్తి దృష్టిని సినిమాలపైనే కేంద్రీకరించినట్లు ఆమె తండ్రి మాటలను బట్టి అర్థమవుతోంది.





## మా ఇంటి బంగారం వాయిదా.. కారణమిదే..!

టాలీవుడ్ హీరోయిన్ సమంత ప్రస్తుతం మా ఇంటి బంగారం మూవీతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాకు నందిని రెడ్డి దర్శకత్వం వహించారు. ఈ మూవీని సామ్ సొంత బ్యానర్‌లో నిర్మించారు. ఇ?ప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ చిత్రం మే 15న విడుదల కానుందని ప్రకటించారు.ఈ సినిమాలో సమంత గృహిణి పాత్రలో కనిపించనుంది. ఇటీవలే రిలీజ్ చేసిన టీజర్‌లో యాక్షన్ సన్నివేశాల్లోనూ సామ్ అదరగొట్టేసినట్లు తెలుస్తోంది.

జూన్‌కు వాయిదా..: అయితే గత కొద్ది రోజులుగా ఈ సినిమా వాయిదా పడనుందని వార్తలొచ్చాయి. ముందుగా ఊహించినట్లుగానే మా ఇంటి బంగారాన్ని పోస్ట్‌పోన్ చేశారు. ఈ మూవీని ఏకంగా నెల రోజుల పాటు వాయిదా వేశారు. వచ్చేనెల అంటే జూన్ 19న రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ నడుస్తుండడంతో మేకర్స్ ఈ నిర్ణయం తీసుకున్నారు.



## తుది దశలో 'ఆదర్శ కుటుంబం'

వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'ఆదర్శ కుటుంబం'. 'హౌస్ నం 47' ఉపశీర్షిక. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. వినోదాత్మక అంశాల మేళవింపుతో క్రైమ్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకున్నట్లు తెలిసింది. ఇటీవలే క్లైమాక్స్‌లోని పోరాట ఘట్టాలను చిత్రీకరించారని, ఇందులో చిత్ర ప్రధాన తారాగణం పాల్గొన్నదని తెలిసింది. ఇంకా కొంత టాకీపార్ట్ మాత్రమే మిగిలి ఉందని, త్వరలో షూటింగ్ మొత్తం పూర్తవుతుందని సమాచారం. ఈ సినిమాలో నారా రోహిత్ ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. దర్శకుడు త్రివిక్రమ్ తనదైన శైలి హాస్యం, కుటుంబ భావోద్వేగాలతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. త్వరలో విడుదల తేదీని ప్రకటించనున్నట్లు తెలిసింది.



## సుకుమార్‌కు కథ చెప్పడం రాదు ..

### జగ్గుభాయ్ కామెంట్స్ వైరల్

తెలుగు సినీ పరిశ్రమలో హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటుడు జగపతిబాబు మరోసారి వార్తల్లో నిలిచారు. ప్రస్తుతం ఆయన కీలక పాత్రలో నటించిన గోదారి గట్టుపైన చిత్రం విడుదలకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో జరిగిన మూవీ ప్రమోషన్స్‌లో దర్శకుడు సుకుమార్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఫిలిం నగర్‌లో చర్చనీయాంశంగా మారాయి. మే 8న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ప్రమోషన్లలో పాల్గొన్న జగపతిబాబు.. సుకుమార్ కథ చెప్పే స్టైల్ గురించి సరదాగా ఆసక్తికర విషయాలు వెల్లడించారు. సుకుమార్‌కు అసలు కథ చెప్పడం రాదు.. ఈ విషయం అతడే ఒప్పుకుంటాడు అంటూ నవ్వులు పూయించారు. నాన్నకు ప్రేమతో సినిమా సమయంలో సుకుమార్ తనకు కథ చెప్పడానికి ప్రయత్నించాడని, కానీ చివరకు విసిగి "సార్.. ఇవన్నీ కాదు, మీరు చేసేయండి" అన్నాడని జగపతిబాబు గుర్తుచేసుకున్నారు. దర్శకుడిపై నమ్మకంతో తాను కూడా వెంటనే ఓకే చెప్పేశానని తెలిపారు. అలాగే రంగస్థలం కథ చెప్పిన సందర్భాన్ని కూడా ఆయన సరదాగా వివరించారు. ఆ సినిమా కథ చెప్పడానికి ముందు సుకుమార్ గంటన్నర యోగా చేసి వచ్చాడు. వచ్చాక కూడా 'సార్.. ప్రెసిడెంట్ సార్.. చొక్కా ఉండదు సార్.. చుట్ట ఉంటుంది సార్.. బావుంటుంది సార్' అన్నాడు. నేను వెంటనే కథ ఓకే.. డేట్స్ ఎప్పుడు చెప్పు అన్నాను అంటూ చెప్పుకొచ్చారు. జగపతిబాబు వ్యాఖ్యలతో అక్కడున్నవారంతా నవ్వుల్లో మునిగిపోయారు.

## సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో నితిన్ కొత్త ప్రాజెక్ట్!



యంగ్ హీరో నితిన్ కథానాయకుడిగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై రూపొందుతున్న తాజా చిత్రం నేడు అత్యంత వైభవంగా ప్రారంభమైంది. పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైన ఈ చిత్ర ప్రారంభోత్సవానికి చిత్ర యూనిట్ సభ్యులు హాజరై సందడి చేశారు. ఈ సినిమా ద్వారా సోము నర్రి దర్శకుడిగా వెండితెరకు పరిచయమవుతుండగా, 'అశోకవనంలో అర్జున కళ్యాణం' ఫేమ్ రితికా నాయక్ నితిన్ సరసన కథానాయికగా నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌కు సురేష్ బొబ్బిలి సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ నెలాఖరు వరకు ఇతర పనులు పూర్తి చేసుకుని, మే రెండో వారం నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను జరుపుకోనుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.